APTEL/RNI/2025/65981
# పొలిటికల్ పవర్
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com
POLITICAL NEWS9 (PN9TV) NVR tv ప్రతి మాట జనం కోసం NAMA BORADCASTING PVT. LTD.
BHARAT TELUGU TV N99 TV తెలుగు న్యూస్
సంపుటి : 04 సంచిక : 259 గురువారం 24 జులై 2025 సంపాదకులు : నామ వినోద్ పేజీలు 10 వెల 5 రూ పబ్లిషర్స్ : హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, గుంటూరు, విశాఖపట్నం , విజయవాడ, కర్నూల్,

## భారత్ పాస్‌పోర్టుకు బూస్ట్: ఇప్పుడు 59 దేశాలకు వీసా-ఫ్రీ ప్రవేశం!

భారత పాస్‌పోర్టు గ్లోబల్‌గా తన ప్రాముఖ్యతను మెరుగుపరుచుకుంటోంది. తాజాగా విడుదలైన హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్2025 ప్రకారం, భారత్ పాస్‌పోర్టు ర్యాంక్ 80వ స్థానంకి చేరుకుంది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే ఐదు స్థాయిల పురోగతిని సూచిస్తోంది.ఈ మెరుగుదలతో భారత పౌరులు ఇకపై 59 దేశాలకు వీసా అవసరం లేకుండా లేదా వీసా ఆన్ అరైవల్ ద్వారా ప్రయాణించగలుగుతారు. ఇది భారతీయులకు పర్యటన, విద్య, వ్యాపార ప్రయాణాల్లో ఎంతో ఊరట కలిగించనుంది.వీసా-ఫ్రీ లేదా వీసా ఆన్ అరైవల్ అందిస్తున్న దేశాల్లో మాల్దీవులు, నేపాల్, భూటాన్, ఇండోనేశియా, శ్రీలంక, థాయిలాండ్, కెన్యా, జమైకా, సెర్చెల్లెస్ వంటి దేశాలు ఉన్నాయి.ప్రముఖ దేశాలతో పోలిస్తే భారత పాస్‌పోర్ట్ ఇంకా మధ్యస్థానంలో ఉన్నప్పటికీ, ప్రస్తుత స్థాయి పురోగతిగా భావించవచ్చు. ఈ జాబితాలో:ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ మొదలైన దేశాలు టాప్‌లో ఉన్నాయి (వీటి పాస్‌పోర్టుతో 194 దేశాలకు వీసా-ఫ్రీ ప్రయాణం).జపాన్, సింగపూర్ గత సంవత్సరాల టాప్ స్థానాలు ఈసారి మూడవ స్థాయికి తగ్గాయి.ఈ మెరుగుదల భారత్ అంతర్జాతీయ నెగోషియేషన్ దౌత్యాల, పౌరుల చురుకైన అంతర్జాతీయ చలనం కారణంగా సాధ్యమైందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




## ఉప రాష్ట్రపతి రేసులో ఆ నలుగురు!




పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉప రాష్ట్రపతి ధన్‌ఖడ్ రాజీనామా
తదుపరి ఉప రాష్ట్రపతిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ
ఉప రాష్ట్రపతి రేసులో నితీశ్, శశిధరూర్, ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్‌లు

## ఐక్యరాజ్య సమితిలో పాకిస్థాన్‌పై విరుచుకుపడిన భారత్

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్ శాశ్వత ప్రతినిధి, రాయబారి పర్వతనేని హరీష్ పాకిస్తాన్‌పై తీవ్ర విమర్శలు చేశారు. భారత్ అభివృద్ధి పథంలో దూసుకుపోతుండగా, పాక్ మతతత్వం, ఉగ్రవాదంలో మునిగిపోయిందని అన్నారు. పహల్గామ్ దాడిలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 మంది అమాయక పౌరులను కాల్చి చంపారని హరీష్ గుర్తు చేశారు. భారత్ 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసిందని తెలిపారు.



## భారీ వర్షాలతో
### తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం



## బీసీ రిజర్వేషన్ బిల్లు
### ఆమోదించకుండా అడ్డుకొంటున్న కేంద్రం




## బండి సంజయ్, ఈటల వివాదంపై
### ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్



## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న స్పీకర్ అయ్యన్న



ఆంధ్రప్రదేశ్ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు బుధవారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు టీటీడీ అధికారులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, శ్రీ వేంకటేశ్వర స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. దర్శనానంతరం మీడియాతో మాట్లాడిన స్పీకర్ గత ఐదేళ్ల కాలంలో తీవ్రంగా నష్టపోయిన రాష్ట్రం ప్రస్తుతం అభివృద్ధి దిశగా ముందడుగు వేస్తోందన్నారు.

## సంక్షోభాలను అవకాశాలుగా
### మలచుకుంటేనే అభివృద్ధి: సీఎం చంద్రబాబు



యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరమని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. -- దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని తెలిపారు. దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని పేర్కొన్నారు.

## ఏఐతో ఉద్యోగాలు..
### మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు




## పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు..
### నిరసనల మధ్య సభ వాయిదా, కొత్త బిల్లుల ప్రవేశం



## నీట్‌లో స్థానిక కోటాపై
### తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు




తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.

పొలిటికల్ పవర్
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in,
e-mail : politicalpower2021@gmail.com
BHARAT TELUGU TV N99 TV తెలుగు న్యూస్



# ఉప రాష్ట్రపతి రేసులో ఆ నలుగురు!

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల వేళ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి హఠాత్తుగా రాజీనామా చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఆయన రాజీనామాను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదించడంతో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరు అనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.ఉపరాష్ట్రపతి పదవి రేసులో నలుగురి పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఇందులో ముఖ్యంగా బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ పేరు కూడా ఉంది. నితీశ్ కుమార్‌ను ఉపరాష్ట్రపతిగా ఎంపిక చేయడం కోసమే జగదీప్ ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించారనే వార్తలు వినిపిస్తున్నాయి. పలు ప్రతిపక్షాలు ఇదే విషయంపై ఆరోపణలు చేస్తున్నాయి. బీహార్‌లో సొంత పార్టీ నేతను సీఎం స్థానానికి ఎంపిక చేసి, నితీశ్ కుమార్ తనయుడికి ఉప ముఖ్యమంత్రి పదవి అప్పగించే ఆలోచనలో భాగంగా కేంద్రంలోని బీజేపీ జగదీప్ ధన్‌ఖడ్‌తో రాజీనామా చేయించిందని అంటున్నారు. అయితే తాను ఆరోగ్య కారణాల రీత్యా రాజీనామా చేస్తున్నట్లుగా జగదీప్ ధన్‌ఖడ్ ప్రకటించారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలంగా వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ పార్టీకి క్రమంగా దూరమవుతున్న సీనియర్ ఎంపీ శశిథరూర్ పేరు కూడా ఉపరాష్ట్రపతి రేసులో వినిపిస్తోంది. ఈయన త్వరలోనే కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పి కమలదళంలో చేరనున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే కేరళలో సొంత పార్టీ నేతలే ఆయనను పక్కన పెట్టినట్లు ప్రకటించడం జరిగింది. ఈ క్రమంలో ఆయనకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.ఈ ఇద్దరితో పాటు ఢిల్లీ, జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్లలో ఒకరికి అవకాశం ఇవ్వవచ్చని కూడా వార్తలు వస్తున్నాయి. ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా గత మూడేళ్లుగా ఢిల్లీ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆప్ అధికారంలో ఉన్న సమయంలో అనేక విషయాల్లో నాటి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తో విభేదించి తరచూ వార్తల్లో నిలిచారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఎల్జీ సక్సేనాతో వివాదం కూడా ఒక కారణమని భావిస్తున్నారు. దీంతో ఆయన కేంద్రం దృష్టిలో పడ్డారు.అలానే ప్రస్తుతం జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న సీనియర్ బీజేపీ నేత మనోజ్ సిన్హా పదవీ కాలం వచ్చే నెల 6వ తేదీతో ముగియనుంది. ఈయన గతంలో పార్టీ జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా వ్యవహరించడంతో పాటు మోదీ తొలి క్యాబినెట్‌లో కేంద్ర సహాయ మంత్రిగానూ పని చేశారు. ఆర్టికల్ 370 రద్దు అయిన తర్వాత జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ గా బాధ్యతలు చేపట్టిన సిన్హా పాలనలో తనదైన ముద్ర వేశారు. ఈ క్రమంలో సిన్హా పేరు కూడా ఉపరాష్ట్రపతి రేసులో వినిపిస్తోంది.

# భారీ వర్షాలతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం

హైదరాబాద్: రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వర్క్స్, ట్రాఫిక్ తదితర అధికారులకి కీలక సూచనలు చేశారు.నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఏస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.భారీ వర్షసూచన..కాగా, భాగ్యనగరానికి వాతావరణ శాఖ భారీ వర్షసూచన చేసింది. భారీ వర్షం నేపథ్యంలో ఐటీ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్ కల్పించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు దిశానిర్దేశం చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా సహకరించాలని ఐటీ కంపెనీలను కోరారు పోలీసులు.హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద..మరోవైపు.. హుస్సేన్ సాగర్‌కు భారీగా వరద పోటెత్తింది. ఎగువ ప్రాంతాల నుంచి ట్యాంక్‌బండ్‌కు భారీగా వరద చేరుకుంది. జీడిమెట్ల, కూకట్‌పల్లి, పికెట్ నాలాల నుంచి హుస్సేన్ సాగర్‌కు వరద ప్రవాహం ఎక్కువగా ఉంది. హుస్సేన్ సాగర్ ప్రస్తుత నీటిమట్టం 513. 34 మీటర్లుగా ఉంది. ఫుల్ ట్యాంక్ లెవెల్ చేరువలోకి హుస్సేన్ సాగర్ చేరుకుంది. తూముల ద్వారా నీటిని వదులుతున్నారు అధికారులు. మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలను జీహెచ్ఎంసీ అప్రమత్తం చేసింది.

# బండి సంజయ్, ఈటల వివాదంపై ఎంపీ అరవింద్ షాకింగ్ రియాక్షన్

ఢిల్లీ: కేంద్రమంత్రి బండి సంజయ్‌మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందంవివాదంపై కీలక వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్. బీఆర్ఎస్ ), కాంగ్రెస్ పార్టీల్లో నేతల మధ్య ఉన్న వైరంపై కూడా ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ఇవాళ(బుధవారం) ఎంపీ అరవింద్ ఢిల్లీ వేదికగా మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌లో రాజగోపాల్ రెడ్డి ఏం చేస్తున్నాడు.. ఆ పార్టీ హై కమాండ్ ఏం చేస్తోంది. అలాగే కొండా మురళి, కొండా సురేఖలు ఏం చేస్తున్నారు. బీఆర్ఎస్‌లో కవిత, కేటీఆర్ ఏం చేస్తున్నారు. పార్టీ అన్నాక కొన్ని వివాదాలు నడుస్తూ ఉంటాయి. బీజేపీ పాత అధ్యక్షుడు, కొత్త అధ్యక్షుడు కలిసి ఈటల రాజేందర్, బండి సంజయ్‌ల విషయంలో కూర్చోని మాట్లాడాలని సూచించారు ఎంపీ అరవింద్.అవసరమైతే బీజేపీ అధిష్టానం పెద్దలు మాట్లాడాలని చెప్పుకొచ్చారు. ఈటల, బండి సంజయ్‌ల విషయంలో బీజేపీ కేంద్ర హై కమాండ్ నోడల్ ఎంక్వైరీ కమిషన్ వేసుకోవాలని సూచించారు. రాజాసింగ్ ఎక్కడున్నా తాము గౌరవిస్తామని.. ఆయన ఐడియాలాజికల్ మ్యాప్ అని అభివర్ణించారు. ఆయన సస్పెండ్ కాలేదని.. రిజైన్ చేశారని గుర్తుచేశారు. రాజాసింగ్ రేపు పార్టీ సభ్యత్వం కోసం మిస్డ్ కాల్ ఇస్తే మెంబర్‌షిప్ తీసుకోవచ్చని సూచించారు. కొన్ని విషయాల్లో మనస్థాపం చెంది రాజాసింగ్ రాజీనామా చేశారని చెప్పుకొచ్చారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు ఒక్కొక్కరికి రెండు నియోజకవర్గాల బాధ్యతలు ఇవ్వాలని కోరారు ఎంపీ అరవింద్.ఎంపీలు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని.. ఫలితం చూపించకపోతే పక్కకు పెట్టాలని అన్నారు. ఏ పార్టీకైనా కార్యకర్తలు కీలకమని తెలిపారు. కార్యకర్తలు, నాయకులు అయ్యే సమయం ఇదని ఉద్ఘాటించారు. ఇందూరు జిల్లాలో జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని తాము గెలుస్తున్నామని జోస్యం చెప్పారు. తెలంగాణలో వచ్చేవి కార్యకర్తల కోసం జరిగే ఎన్నికలని.. బీజేపీ శ్రేణులు ఈ విషయాన్ని ప్రాధాన్యతగా తీసుకోవాలని సూచించారు. తమ కార్యకర్తలను నాయకులుగా చేయాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని ఎంపీ ధర్మపురి అరవింద్ పిలుపునిచ్చారు.

# సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి: సీఎం చంద్రబాబు

యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం ఉండటం సంతోషకరమని ఏపీ సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని తెలిపారు. దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని పేర్కొన్నారు.విజయవాడ: సంక్షోభాలను అవకాశాలుగా మలచుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు (%జవీ జప్ట్రుఅనత్ఝుఝుఎబ ఛీఝఱనబ%) ఉద్ఘాటించారు. ఆర్థిక సంస్కరణలు, 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని తెలిపారు. ఏడారి నుంచి స్వర్గాన్ని సృష్టించిన దేశం దుబాయ్ అని కొనియాడారు. సరికొత్త ఆలోచనలతోనే కొత్త ఆవిష్కరణలు సాధ్యమని నొక్కిచెప్పారు. వికసిత్ భారత్‌తో 2047 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదుగుతోందని వ్యాఖ్యానించారు. ఏపీలో 2026 జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. యూఏఈ అభివృద్ధిలో భారత్ భాగస్వామ్యం హర్షణీయమని అన్నారు. దుబాయ్‌ను చూస్తుంటే తనకు అసూయ వేస్తోందని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.దుబాయ్‌లో ఎడారి ప్రాంతాలు, బీచ్‌లు పర్యాటకులకు ఆహ్లాదకర అనుభూతిని కలిగిస్తాయని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. 1991లో ఆర్థిక సంస్కరణలు,.. 1995లో టెక్నాలజీ రివల్యూషన్‌తో పరిస్థితి మారిందని పేర్కొన్నారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ(బుధవారం జులై 23) విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్ – యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చించారు. పెట్టుబడులకు ముఖద్వారంగా ఏపీ అనే అంశంపై సీఎం మాట్లాడారు. ఈ సమావేశంలో ఇన్వెస్టోపియా సీఈఓ డాక్టర్ జీన్ ఫేర్స్, సీఐఐ వైస్ ప్రెసిడెంట్, భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ సుచిత్ర కె.ఎల్ల, పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రసంగించారు.

ఇండియాను వ్యాపార పరంగా విస్మరించలేరు..'నేను జనవరిలో అబ్దులా బిన్‌ను కలిశాను.. అప్పుడు ముందు ఏపీకి రావాలని కోరాను. ఏపీ గురించి మీకు అప్పుడే అర్థం అవుతుందని చెప్పాను. ఇచ్చిన మాట ప్రకారం ఆయన ముందు ఆంధ్రప్రదేశ్‌కే వచ్చారు. యూఏఈని ఓ దేశంగా చూస్తే ప్రతి దేశానికి కొంత అడ్వంటేజ్ ఉంటుంది. దుబాయ్ ప్రాంతంలో 50 డిగ్రీల టెంపరేచర్, ఎడారి ఉన్నా ఆ ప్రాంతాన్ని వారు స్వర్గంలా మార్చారు. అక్కడి అభివృద్ధిని చూశానని.. వారు ఇంటర్నెట్ సిటీకి రూపకల్పన చేస్తే.. నేను హైటెక్ సిటీ ఏర్పాటు చేశా. 2021లో మనం కరోనా వల్ల భయపడ్డాం.. ఆ సమయంలో యూఏఈ ఇస్టోపియాను తీసుకువచ్చారు. డిఫరెంట్‌గా ఆలోచిస్తే మనం ఉన్నత శిఖరాలకు చేరుకుంటాం. 1.1కోట్ల మంది యూఏఈ జనాభాలో 40శాతం మంది ఇండియన్స్. వారి ద్వారా కూడా యూఏఈలో అభివృద్ధి జరుగుతుంది. మనకు అక్కడ అవకాశాలు వస్తున్నాయి. ఇండియాను ఎవ్వరూ వ్యాపార పరంగా విస్మరించలేరు. డెమోగ్రఫిక్, డివిడెంట్ కేవలం ఇండియాకు మాత్రమే ఉంది. చాలా దేశాలు వయస్సు సమస్యతో ఇబ్బందులు పడుతున్నాయి.

# ఏఐతో ఉద్యోగాలు.. మంత్రి లోకేష్ కీలక వ్యాఖ్యలు

క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ కంప్యూటింగ్ యూస్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మన మిత్ర ద్వారా మెరుగైన సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. గతంలో ఎయిర్‌పోర్ట్ ఎలా ఒక ప్రాంతం రూపురేఖలు మార్చిందో చూశామని తెలిపారు. తెలంగాణ జీడీపీలో ఎయిర్‌పోర్ట్ వల్ల ఆదాయం 17శాతం నుంచి 18శాతానికి పెరిగిందని వివరించారు. ఏపీలో పెట్టుబడులు ప్రోత్సహించడమే లక్ష్యంగా పారిశ్రామిక వేత్తలతో ఇవాళ(బుధవారం, జులై 23) విజయవాడలో సమ్మిట్ నిర్వహించారు. యూఏఈ పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ఈ సదస్సు జరిగింది. భారత్– యూఏఈ ఆర్థిక సంబంధాల బలోపేతంపై మంత్రి నారా లోకేష్ ఈ సదస్సులో ప్రసంగించారు.క్వాంటమ్ కంప్యూటింగ్ అమరావతిలో గేమ్ చేంజర్ అవుతుందని మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఎవ్వరూ క్వాంటమ్ గురించి మాట్లాడనప్పుడు తాము క్వాంటమ్ యూజ్ కేసుల గురించి మాట్లాడుతున్నామని తెలిపారు. ఏఐ మంత్రిని కలిగి ఉన్నా మొదటి దేశం యూఏఈ అని వెల్లడించారు. ఏపీ ఇప్పుడు ఏఐని అడాప్ట్ చేసుకుని హ్యాకథాన్‌లు నిర్వహిస్తోందని వ్యాఖ్యానించారు. ఏఐ వల్ల ఉద్యోగాలు పోతాయని కొంతమందిలో ఆందోళన ఉందని.. అయితే పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలు తెచ్చిందని అన్నారు. అలా ఏఐ కూడా చాలా ఉద్యోగాలు తెస్తోందని.. ఏఐ మనకు వే ఆఫ్ లైఫ్ అని చెప్పారు. దీన్ని బేసిక్ డ్రాఫ్టింగ్‌కు వాడతానని చెప్పుకొచ్చారు లోకేశ్. ఈ సమావేశం సారాంశాన్ని సమ్మరైజ్ చేయడానికి ఏఐని ఉపయోగిస్తున్నానని మంత్రి నారా లోకేష్

# పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు.. నిరసనల మధ్య సభ వాయిదా, కొత్త బిల్లుల ప్రవేశం

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో మూడో రోజు కీలకమైన అంశాలపై చర్చ జరగాల్సి ఉండగా, నిరసనలు, గందరగోళం కారణంగా సభలు సజావుగా కొనసాగడం లేదు. ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ, ప్రతిపక్షాల వైఖరి సభా కార్యకలాపాలను దెబ్బతీస్తోందని బీజేపీ సభ్యులు ఆరోపిస్తున్నారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాలుమూడో రోజు కొనసాగుతున్నప్పటికీ, ప్రతిపక్షాల నిరసనలు, కోలాహలం కారణంగా సభలు సజావుగా కొనసాగడం లేదు. గత రెండు రోజులుగా ప్రతిపక్ష సభ్యుల ఆందోళనలతో లోక్‌సభ, రాజ్యసభలు అస్తవ్యస్తంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈరోజు ఆందోళనల నడుమ ఇరు సభలు మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడ్డాయి. సమావేశాలు ప్రత్యక్ష ప్రసారం అవుతున్నప్పటికీ, చర్చలు సాగకపోవడంతో సభలు స్తంభించాయి.బీజేపీ ఎంపి అరుణ్ గోవిల్ ప్రతిపక్షాల వైఖరి పట్ల అసహనం వ్యక్తం చేశారు. పార్లమెంట్ నడపడానికి ఎంత ఖర్చవుతుందో ప్రతిపక్షాలకు పట్టింపు లేదన్నారు. ప్రభుత్వం ప్రతి అంశంపై చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. కానీ, ప్రతిపక్షం మాత్రం చర్చకు ఆసక్తి చూపకుండా, కేవలం గందరగోళం సృష్టించడానికే ప్రాధాన్యం ఇస్తోందని, ఇది సిగ్గుచేటని విమర్శించారు.

# నీట్‌లో స్థానిక కోటాపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు

తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది.హైదరాబాద్: తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది.హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. గతేడాది మాత్రం పిటీషనర్లకు మినహాయింపు ఇచ్చింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు విద్యార్థులు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీషన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా

# బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా అడ్డుకొంటున్న కేంద్రం

తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం అడ్డుకుంటోందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఈ బిల్లు ఆమోదం పొందితే.. బీసీ వర్గాలకు న్యాయం జరుగుతుందన్నారు.న్యూఢిల్లీ, జులై 23: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం నాడు సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీసీ కులగణన విజయవంతంగా నిర్వహించామని చెప్పారు. బీసీ కులగణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు.గత వందేళ్లుగా వాయిదా పడిన కులగణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై కులగణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను కలుపుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి వారికి సైతం ఈ రిజర్వేషన్ల గురించి వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను కాంగ్రెస్సే అమలు చేయాలని, కేంద్ర సహాయం కోరకూడదంటూ వింతగా మాట్లాడుతున్నారని చెప్పారు. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు రేవంత్ రెడ్డి. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

ముస్లిం రిజర్వేషన్లు తొలగించాక తెలంగాణ గురించి మాట్లాడాలంటూ బీజేపీ నేతలకు సూచించారు. ఇలాగే మాట్లాడితే తెలంగాణలో బీజేపీని ప్రజలు తుడిచి పెట్టేస్తారని జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు.. బీజేపీ సహా అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానానికి మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. రాజ్యాంగానికి లోబడే రిజర్వేషన్లు పెంచాలంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆ పదవి బండారు దత్తాత్రేయకు..ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణ వ్యక్తికి ఇవ్వాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బండారు దత్తాత్రేయకు ఆ పదవి కేటాయించాలని కేంద్రానికి ఆయన సూచించారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తేనే బీసీలకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు.అలాగే తెలుగు రాష్ట్రాలకు సరైన గౌరవం దక్కుతుందని అభిప్రాయపడ్డారు. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తే.. తాను ఇండియా కూటమితో మాట్లాడతానని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇస్తే.. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలని కోరతానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

పొలిటికల్ పవర్
గురువారం 24 - జులై - 2025

# ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

## విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి






హిమాయత్ నగర్ లోని ప్రభుత్వ పాఠశాల,కాచిగూడ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని విద్యార్థుల

హైదరాబాద్: 23 జూలై (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ,పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ నేడు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలలు,జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు ఆరోపించారు.బంద్ సందర్భంగా తరగతులను బహిష్కరించి, నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ, కల్లూరు ధర్మేంద్ర లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని,దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకమని వారు ఆరోపించారు.అదే విధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని,రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్ మహమూద్, వంశీ, అరుణ్, చెట్టుకింది శ్రీనివాస్, పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ: కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



శేరిలింగంపల్లి జూలై 23 పొలిటికల్ పవర్ న్యూస్,ఎండనక వాననక పనిచేసే పారిశుధ్య కార్మికుల కొరకు ప్రభుత్వం అందించిన శానిటేషన్ సేఫ్టీ కిట్లను 124 ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే విధంగా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను అభినందించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్మికుల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం అందించిన సేఫ్టీ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్థాలు రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, ఎస్.ఎఫ్.ఏ వెంకట్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అధైర్య పడకండి అండగా నేనున్నాను

## డిజెఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్

పొలిటికల్ పవర్ న్యూస్ 9టివి తెలంగాణ స్టేట్ బ్యూరో కుషనపెల్లి సతీష్,జూలై 23 మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి పట్టణంలోని జర్నలిస్ట్ సంతోష్ ఆరోగ్యం బాలేదు అని తెలిసిన వెంటనే డాక్టర్ తో మాట్లాడి, హాస్పిటల్ లో జర్నలిస్ట్ మిత్రుడుని పరామర్శించిన డీజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ ఆయన మాట్లాడుతూ సంతోష్ కి డిజెఫ్ అండగా ఎపుడు ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి కోలా శ్రీను,పులి మధునేష్,సతీష్ పాల్గొన్నారు.



# గద్ద నుండి 5 అద్భుతమైన బిజినెస్ సూత్రాలు

## - బిజినెస్ మెన్ లా ఎదగాలంటే ఇదే మార్గం!



పొలిటికల్ పవర్ అండ్ టీవీ టీవీ : ఆంధ్ర ప్రదేశ్ అండ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో యామల రామమూర్తి : వ్యాపారంలో విజయం సాధించడం ప్రతి వ్యాపారవేత్త కల. అయితే, విజయ రహస్యాలను నేర్చుకోవడానికి అంతర్జాతీయ బిజినెస్ స్కూల్‌లకే వెళ్లాల్సిన అవసరం లేదు. మన చుట్టూ ఉన్న ప్రకృతిని గమనిస్తే చాలు, ఎన్నో అమూల్యమైన పాఠాలు నేర్చుకోవచ్చు. పక్షులలో రాజుగా, విష్ణుమూర్తి వాహనంగా గుర్తింపు పొందిన లిగద్ద (%ఞుస్త్రీ%)లి నుండి మనం అనేక వ్యాపార సూత్రాలను గ్రహించవచ్చు. ?? గద్ద నుండి వ్యాపారం నేర్చుకోవడమా అని ఆశ్చర్యపోకండి! పెద్ద పెద్ద బిజినెస్ స్కూల్స్ కూడా ఈ సూత్రాలను తమ విద్యార్థులకు బోధిస్తున్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! వ్యాపారంలో విజయం అంటే కేవలం లాభాలు సంపాదించడం కాదు, అది ఒక సవాలు.

కొత్తగా ప్రారంభించిన వ్యాపారమైనా లేదా ఇప్పటికే నడుస్తున్నదైనా, చిన్నదైనా పెద్దదైనా అనేక సవాళ్లు, ఒడిదుడుకులు ఎదుర్కుంటూ ముందుకు సాగాలి. ఒక చిన్న వ్యాపారం నుండి పెద్ద వ్యాపారవేత్తగా ఎదగాలంటే అపారమైన దీక్ష, కఠోర శ్రమ అవసరం. అటువంటి విజయానికి గద్ద నుండి నేర్చుకోవలసిన కీలక విషయాలు ఇక్కడ ఉన్నాయి:

1. దూరదృష్టి : గద్ద లక్షణం: ఆకాశంలో ఎంతో ఎత్తులో విహరించే గద్దకు అద్భుతమైన దూరదృష్టి ఉంటుంది. దాదాపు 5 కిలోమీటర్ల దూరం నుండి కూడా తన ఆహారాన్ని స్పష్టంగా చూడగలదు. బిజినెస్ గుణపాఠం:తక్షణ ప్రయోజనాలపై కాకుండా, దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి సారించాలి. భవిష్యత్తును అంచనా వేస్తూ, సరైన అవకాశం కోసం వేచి చూసే నైపుణ్యం ఉండాలి. ??

2. గద్ద లక్షణం:గద్ద ఎల్లప్పుడూ ఎత్తులో ఒంటరిగా తిరుగుతూ ఉంటుంది, గుంపులుగా కనిపించదు. ఇది అప్రమత్తంగా ఉంటూ, తన వేట కోసం సరైన సమయం కోసం వేచి చూస్తుంది. అవకాశం వచ్చినప్పుడు వేగంగా దూకి తన లక్ష్యాన్ని సాధిస్తుంది. లిబిజినెస్ గుణపాఠం:లి నిజమైన నాయకులు ప్రజలతో ఉన్నప్పటికీ, తమ లక్ష్యంపై లిఏకాగ్రతతోలి ఉంటారు. ఇతరులపై పూర్తిగా ఆధారపడకుండా, లిస్వతంత్రంగా నిర్ణయాలులి తీసుకుంటూ వ్యాపారాన్ని విజయవంతం చేయాలి.

3. సవాళ్ళను స్వీకరించడం గద్దలకు తుఫానులంటే భయం ఉండదు అవి తుఫాను వచ్చినప్పుడు కూడా హాయిగా విహరిస్తాయి, ఆ వాతావరణాన్ని ఆస్వాదిస్తాయి. బిజినెస్ గుణపాఠం: వ్యాపారవేత్తలు కూడా కొత్త సవాళ్ళను ఎదుర్కోవడానికి గద్దల్లా లిసిద్ధంగాలి ఉండాలి. సమస్యలు వచ్చినప్పుడు కంగారు పడకుండా, వాటిని లిఅవకాశాలుగాలి మలుచుకోవాలి.

4. ప్రతికూలతను ఎదుర్కోవడంగద్ద లక్షణం: వయసు పెరిగే కొద్దీ గద్దల పాత ఈకలు రాలిపోయి, కొత్తవి వస్తాయి. ఈ ప్రక్రియ (%వీశీీఱఅవ%) గద్దకు చాలా బాధాకరమైనది. ఈ సమయంలో అవి సరిగా ఎగరలేవు కూడా. అయినప్పటికీ, అవి ఓపికగా నొప్పిని భరిస్తూ, కొత్త ఈకలు వచ్చేవరకు వేచి చూస్తాయి. బిజినెస్ గుణపాఠం: వ్యాపారంలో కష్టాలు, ఒడిదుడుకులు సహజం. ఒక మంచి వ్యాపారవేత్త వీటిని అంగీకరించాలిలి మార్పులను స్వీకరించి, వాటికి అనుగుణంగా మారినప్పుడే విజయం లభిస్తుంది.

5. నాణ్యత %ఢ% లక్ష్యం గద్ద లక్షణం: గద్దలు చనిపోయినవాటిని తినవు. అవి శక్తివంతమైన వేటగాళ్లు మరియు చిన్న చిన్న వేటలపై దృష్టి పెట్టవు. బిజినెస్ గుణపాఠం:లి గొప్ప వ్యాపారం చేయాలనుకునేవారు చిన్న చిన్న అవకాశాలపై కాకుండా, తమ శక్తిని, వనరులను లిముఖ్యమైన, ఖచ్చితంగా విజయం సాధించే అవకాశమున్న పెద్ద లక్ష్యాలపైలిలి కేంద్రీకరించాలి. నాణ్యతకు, లక్ష్య శుద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ ఐదు సూత్రాలను గద్ద నుండి ఆదర్శంగా తీసుకుని, జీవితంలోనూ, వ్యాపారంలోనూ లిదూరదృష్టి, స్వాతంత్ర్యం, ధైర్యంగా సవాళ్ళను ఎదుర్కోవడం, ప్రతికూలతలకు తగ్గట్టు మారడం మరియు సరైన లక్ష్యాలపై దృష్టి పెట్టడంలి ద్వారా మీరు కూడా గొప్ప వ్యాపారవేత్తగా ఎదగగలరు!

# వర్షాల ఎఫెక్ట్.. వర్క్ ఫ్రమ్ హోమ్ చేయండి: పోలీసులు హెచ్చరిక..

శేరిలింగంపల్లి జూలై 23 పొలిటికల్ పవర్ న్యూస్వర్షాల ఎఫెక్ట్ వర్క్ ఫ్రమ్ హోమ్ చేయాలని పోలీసులు హెచ్చరించారు,తెలంగాణలో వర్షాలు దంచికొడుతున్నాయి. హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో సైబరాబాద్ పోలీసులు కీలక సూచనలు జారీ చేశారు.అత్యవసరమైతే తప్పా బయటకు రావొద్దని, ఉద్యోగులు వీలైతే వర్క్ ఫ్రమ్ హోమ్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే వాతావరణ శాఖ రాష్ట్రంలోని పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. వర్షాల ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.



# కడెం ప్రాజెక్ట్ ప్రెస్ ది అలర్ట్



పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో కుషనపెల్లి సతీష్,జూలై 23పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవీ.కడెం ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా మిత్రులకు పోలీస్,రెవెన్యూ అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు తెలియజేయునది ఏమనగా కడెం పరివాహక ప్రాంతంలో( క్యాచ్మెంట్) వర్షాలు ఎక్కువగా పడే అవకాశం ఉన్నందున ఈరోజు (23.07.2025) కడెం ప్రాజెక్టు వరద గేట్లు నుండి నీళ్లను వదిలే అవకాశం ఉన్నందున నదీ పరివాహక ప్రాంతం లోకి (దిగువన) పశువులు గాని గొర్రెలు గాని మొదలగునవి వెళ్లకుండా అలాగే పల్లెకారులు, గొర్రె కాపరులు మరియు రైతులు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండవలెనని కోరనైనది. రాథోడ్ విట్టల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విభాగం నం.4, కడెం.

# ఆంధ్రప్రదేశ్‌లో గ్రీన్ హైడ్రోజన్ విప్లవం -అమరావతి డిక్లరేషన్‌తో సరికొత్త శకం!

పొలిటికల్ పవర్ అండ్ పీవీ టీవీ : ఆంధ్రప్రదేశ్ %ొ% తెలంగాణ స్టేట్స్ బ్యూరో యామల రామమూర్తి : జూలై 23, 2025: ఆంధ్రప్రదేశ్‌ను భవిష్యత్ శక్తి కేంద్రంగా, పర్యావరణ అనుకూల రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమరావతిలో రెండు రోజుల పాటు జరిగిన గ్రీన్ హైడ్రోజన్ సమ్మిట్‌లి విజయవంతంగా ముగిసింది. సుమారు 600 మందికి పైగా ప్రతినిధులు, పరిశ్రమ నిపుణులు, శాస్త్రవేత్తలు, విధాన రూపకర్తలు, మరియు పెట్టుబడిదారులు పాల్గొన్న ఈ సమ్మిట్, రాష్ట్రంలో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మరియు వినియోగానికి సంబంధించిన భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించింది.

గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్ విడుదల!సమ్మిట్ ముగింపు సందర్భంగా, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చారిత్రాత్మకమైన "గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ-అమరావతి డిక్లరేషన్"ను విడుదల చేశారు. ఈ డిక్లరేషన్ ఆంధ్రప్రదేశ్‌ను 2030 నాటికి దేశంలోనే ప్రముఖ గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీగా మార్చేందుకు స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించింది.డిక్లరేషన్‌లో ముఖ్య అంశాలు:

లక్ష్యం: 2030 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మరియు అనుబంధ పరిశ్రమలకు ఒక హబ్‌గా అభివృద్ధి చేయడం పెట్టుబడులు: గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులలో దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి అనుకూలమైన విధానాలను రూపొందించడం.పరిశోధన %ొ% అభివృద్ధి (%=ొణ%):లి గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధి మరియు ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం అగ్రశ్రేణి విద్యాసంస్థలు మరియు పరిశోధనా కేంద్రాలతో భాగస్వామ్యం.మానవ వనరుల అభివృద్ధి: గ్రీన్ హైడ్రోజన్ రంగంలో నైపుణ్యం కలిగిన కార్మికులను, నిపుణులను తయారు చేయడానికి ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించడం. మౌలిక సదుపాయాలు: గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, రవాణా మరియు పంపిణీకి అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధి నీటి వినియోగం: గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి ముఖ్యమైన నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించడం మరియు సముద్రపు నీటిని శుద్ధి చేసే డీశాలినేషన్ ప్లాంట్లను ప్రోత్సహించడం.




పాలసీ మద్దతు: గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులను వేగవంతం చేయడానికి, ప్రోత్సాహకాలను అందించడానికి సరళీకృత పాలసీలను రూపొందించడం. సమ్మిట్‌లో జరిగిన కీలక చర్చలు:ంండు రోజుల సమ్మిట్‌లో వివిధ సెషన్లలో గ్రీన్ హైడ్రోజన్ యొక్క అనేక కోణాలపై చర్చలు జరిగాయి: ఉత్పత్తి సాంకేతికతలు:లి ఎలక్ట్రోలైజర్ టెక్నాలజీలు, పునరుత్పాదక ఇంధన వనరుల (సౌర, పవన) అనుసంధానంపై చర్చ. నిల్వ %ొ% రవాణా సవాళ్లు: గ్రీన్ హైడ్రోజన్‌ను సురక్షితంగా, సమర్థవంతంగా నిల్వ చేయడం మరియు రవాణా చేయడంలో ఉన్న సవాళ్లు, పరిష్కార మార్గాలు. వినియోగ రంగాల అన్వేషణ:లి రవాణా (హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్ వాహనాలు), పరిశ్రమలు (ఉక్కు, సిమెంట్, ఎరువులు), విద్యుత్ ఉత్పత్తిలో గ్రీన్ హైడ్రోజన్ వినియోగంపై దృష్టి సారించారు. ఆర్థిక అవకాశాలు:లి గ్రీన్ హైడ్రోజన్ రంగం ద్వారా ఏర్పడే ఉపాధి అవకాశాలు, ఆర్థిక వృద్ధిని ఎలా సాధించాలనే దానిపై నిపుణుల ప్రసంగాలు. లిప్రభుత్వ పాత్ర:లి గ్రీన్ హైడ్రోజన్ పరిశ్రమకు ప్రభుత్వ మద్దతు, నియంత్రణల ఆవశ్యకతపై చర్చించారు. ముఖ్యమంత్రి దృష్టి: ఏపీ గ్రీన్ హైడ్రోజన్ దిశగా!లిసమ్మిట్‌లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గ్రీన్ హైడ్రోజన్ భవిష్యత్ ఇంధనంగా అవతరిస్తుందని, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుందని నొక్కి చెప్పారు. "ఆంధ్రప్రదేశ్ విస్తారమైన పునరుత్పాదక ఇంధన వనరులు, పొడవైన తీరప్రాంతం మరియు నైపుణ్యం కలిగిన మానవ వనరులతో గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తికి అనువైన ప్రదేశం. ఈ డిక్లరేషన్ కేవలం ఒక ప్రకటన కాదు, ఇది భవిష్యత్తుకు మా నిబద్ధత. 2030 నాటికి ఏపీని గ్రీన్ హైడ్రోజన్ రంగంలో ప్రపంచ స్థాయి నాయకుడిగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. ఈ సమ్మిట్ మరియు డిక్లరేషన్ విడుదల ఆంధ్రప్రదేశ్‌కు కొత్త పారిశ్రామిక, ఆర్థిక ప్రగతిని తీసుకురావడమే కాకుండా, స్వచ్ఛమైన ఇంధన భవిష్యత్తు వైపు దేశం యొక్క ప్రయాణంలో ఒక కీలకమైన మైలురాయిగా నిలవనుంది.

# అందుగులపేట సాయిమిత్ర గార్డెన్స్ లో ఇందిరా మహిళ శక్తి సంబరాలు

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్మిక,మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి.

## హాజరైన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,అడిషనల్ కలెక్టర్ చంద్రయ్య,జిల్లా అధికారులు.

పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవీ తెలంగాణ స్టేట్ బ్యూరో కుషనపెల్లి సతీష్జులై 23 పొలిటికల్ పవర్ న్యూస్ 9టీవీ మంచిర్యాల జిల్లా : మందమర్రి మండలం అందుగులపేట సాయిమిత్ర గార్డెన్స్ లో ఇందిరా మహిళ శక్తి సంబరాలు. పెద్ద ఎత్తున పాల్గొన్న మహిళలు.మహిళ సంఘాలకు 17.21 కోట్ల రూపాయల ను వడ్డీ లేని రుణాల చెక్కును అందించిన మంత్రి. కళ్యాణ లక్ష్మి,షాది మూభరక్ చెక్కులను లబ్ధిదారులకు అందచేసిన మంత్రి వివేక్ వెంకటస్వామి. మంత్రి వివేక్ వెంకటస్వామి కామెంట్స్. పేద ప్రజల అభివృద్దే ధ్యేయంగా తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుంది. రాష్ట్రంలో గిగ్ వర్కర్స్ కు సమాన పనికి సమాన వేతనం,ఉద్యోగ భద్రత కల్పించే విధంగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుంది. సింగరేణి సంస్థలో పని చేసే ఔట్ సోర్సింగ్ వర్కర్స్ ఉద్యోగులకు మినిమం వేజెస్ పెంచేలా సింగరేణి సిఎండి తో చర్చి. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుంది. వడ్డీ లేని రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇళ్లు,200 యూనిట్ల ఉచిత విద్యుత్,రైతు భరోసా,మహిళలకు ఫ్రీ బస్,గ్యాస్ సబ్సిడీ,కొత్త రేషన్ కార్డులు,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల ఉచిత వైద్యం అందిస్తుంది. చెన్నూరు నియోజకవర్గం లో 3882 కొత్త రేషన్ కార్డులను మంజూరు చేశాం. 3880 మంది పేర్లను రేషన్ కార్డుల్లో కొత్తగా పేర్లు నమోదు చేయడం జరిగింది. తెలంగాణలో రైతులకు భరోసా కల్పిస్తూ సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది.దేశంలో ఏ రాష్ట్రం కూడా అమలు చేయలేని సన్న బియ్యం పథకాన్ని తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుంది. 9 వేల కోట్లతో సన్న బియ్యం పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టింది. చెన్నూరు నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం. ఇల్లు వచ్చిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు తొందరగా చేపట్టాలి.మహిళ సమైక్య సంఘాల తోడ్పాటు అందించేందుకే మహిళా శక్తి పథకం కింద మందమర్రి లో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తా.మహిళ శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళ సంఘాలకు క్యాంటీన్లు,ఎలక్ట్రిక్ బస్సులు,పెట్రోల్ బంక్ లు మంజూరు చేస్తున్నాం.2000కోట్ల రూపాయల ఖర్చుతో మహిళకు ఫ్రీ బస్ సౌకర్యం కాంగ్రెస్ ప్రభుత్వం కల్పించింది. 24 వేల కోట్ల రూపాయలను ఏక కాలంలో రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుంది.








# బట్టలపై మరకలు తొలగించి..

## మిలమిలా మెరిసేలా చేస్తున్న పారాసెటమాల్...



శేరిలింగంపల్లి జూలై 23 పొలిటికల్ పవర్ న్యూస్.శరీరం అలసిపోయినా లేదా జ్వరం వచ్చినా.. వెంటనే ఒక చిన్న పారాసెటమాల్ టాబ్లెట్ వేసుకుంటే చాలు ఉపశమనం లభిస్తుంది. అయితే జ్వరం చాలా ఎక్కువగా ఉంటే. కొన్నిసార్లు ఈ టాబ్లెట్ కూడా పనిచేయదు. అప్పుడు వైద్యులు ఈ టాబ్లెట్ తో పాటు ఇతర యాంటీబయాటిక్ మందులను తీసుకోవాలని సలహా ఇస్తారు. ఏది ఏమైనా ప్రతి ఇంట్లో ఉండే ప్రథమ చికిత్స వస్తు సామగ్రిలోని పారాసెటమాల్ కి ప్రత్యేక స్థానం ఉందని చెప్పవచ్చు. అయితే ఈ టాబ్లెట్ అనేక ఇతర ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారని మీకు తెలుసా.. వైరల్ అవుతున్న వీడియోలో ఇదే విషయాన్నీ తెలిపారు.మీరు ధరించిన బట్టలపై పసుపు లేదా నూనె వంటి మరకలు పడి.. వాటిని తొలగించడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తారు. అటువంటి వారు బట్టలు ఉతకేటప్పుడు పారాసెటమాల్ వాడవచ్చు. చాలా మంది ఆస్ప్రిన్ వాడమని కూడా సిఫార్సు చేస్తున్నారు.ఇటీవల సోషల్ మీడియాలో ఒక వీడియో వైరల్ అవుతోంది. ఇందులో ఒక మహిళ పారాసెటమాల్ సహాయంతో బట్టలపై ఉన్న మరకలను క్షణాల్లో శుభ్రం చేస్తున్నట్లు చూడవచ్చు. బట్టలు శుభ్రం చేయడానికి, ఆమె రెండు 650 ఎం.జి పారాసెటమాల్ మాత్రలను తీసుకుని వేడి నీటిలో వేసి వాటిని కరిగించింది.

దీని తరువాత ఆ నీటిలో బేకింగ్ సోడా, డిటర్జెంట్ జోడించింది. తరువాత నీటిలో ఇవన్నీ కరిగేలా కలిపి ఆ నీరు చల్లగా అయిన తర్వార మరకలు ఉన్న దుస్తులను ఆ నీటిలో ముంచాడు. కొంచెం సేపటి తర్వాత బట్టలపై ఉన్న మరకను రుద్దాడు. తర్వాత ఆ బట్టని నీటిలో ముంచి పైకి తీసిన తర్వత దానిపై ఉన్న మరకలు తొలగి.. ఆశ్చర్యకరంగా బట్టలు మెరుస్తున్నాయి. సోషల్ మీడియా వినియోగదారులు ఈ వీడియో గురించి రకరకాల వ్యాఖ్యలుచేస్తున్నారు.ఇదినమ్మలేకపోతున్నామని కామెంట్ చేస్తున్నారు.ఒక యూజర్ 'మిగిలిన మరకలను డిటర్జెంట్ తో శుభ్రం చేశారా అని నాకు ఆశ్చర్యంగా ఉంది' అని రాశారు. మరొకరు 'ఇలాంటి పిచ్చి ట్రిక్స్ తో ప్రజలను పిచ్చివాళ్లను చేస్తున్నారు' అని రాశారు. ఇది కాకుండా, ఈ వీడియోపై చాలా రకరకాల వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతేకాదు తలనొప్పి లేదా జ్వరం కోసం తీసుకునే పారాసెటమాల్ మాత్రలు ఆరోగ్యానికి మాత్రమే కాదు బట్టలపై మరకలు తొలగించేందుకు కూడా ఉపయోగిస్తున్నారా.. దేవుడా అని ఫన్నీగా కామెంట్ చేస్తున్నారు కొందరు.

# బైరోజు చంద్ర శేఖర్ కు ప్రతిభా పురస్కారం అభినందనీయం

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో వనపర్తి జిల్లా 23 జులై 2025: వంశ పారంపర్య శిల్పిబైరోజు చంద్ర శేఖర్ కు ప్రతిభా పురస్కార%శీ% రావడం అభినందనీయం అని మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ జి.వామన్ గౌడ్ అన్నారు.ఇటీవల సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నుండి శిల్పకళా రంగంలో "ప్రతిభా పురస్కార%శీ%" అందుకున్న శిల్పి బైరోజు చంద్ర శేఖర్ ను కొత్తకోటలో బుధవారం ఆయన స్వగృహంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... వంశపారంపర్యంగా వస్తున్న శిల్పకళను చిన్ననాటి నుండి నేర్చుకొని ఎన్నో దేవాలయాలకు వందలాది విగ్రహాలను తయారు చేయడం అభినందనీయమని అన్నారు. నలభై ఏళ్లకు పైగా సాగిన ఆయన శిల్పకళా జీవితంలో ఇలాంటి అవార్డులను అందుకోవడం కొత్త ఉత్సాహాన్నిస్తుందని సాహితీ వేత్తగా, వ్యాఖ్యాతగా కూడా బైరోజు చంద్ర శేఖర్ కు మంచి గుర్తింపు ఉందని వామన్ గౌడ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాములు, పాండు కుమార్, ఉపాధ్యాయులు ఈశ్వర్ రెడ్డి, మైనొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# చీకరుచెట్టు తాండలో ఇందిరమ్మ గృహాల మొదటి బిల్లు మంజూరు

## లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్



పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం చీకరుచెట్టు తాండ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ గృహాల నిర్మాణానికై గ్రామ ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులను ఎంపిక చేయగా మొదటి విడత బేస్మెంట్లు పూర్తిచేసిన లబ్ధిదారులు 1) వాడ్యావత్ నారి భర్త పుల్య, 2) మూడవతు సునీత భర్త రమేష్, లకు మొదటి విడతగా ఒక లక్ష రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఖాతాలలో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఆనందంతో వనపర్తి శాసనసభ్యులు తుడిమేగా రెడ్డికి, గ్రామపంచాయతీ కార్యదర్శి, హౌసింగ్ ఏఈ, మాజీ సర్పంచ్ రాధాకృష్ణ, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సునీల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

# ఖమ్మం నగరంలో నాణ్యతకు నమ్మకానికి అందుబాటు ధరలకు కేరాఫ్...ఆటో ప్రో షోరూమ్..



పొలిటికల్ పవర్ %ఒ%భారత్ టీవీ ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ స్టేట్ బ్యూరో డాక్టర్ యం యస్ చిన్ని! ఖమ్మం లో కార్ ఇన్ ఆటో మార్ట్ సంస్థతో శ్రీకారం చుట్టి.. వినియోగదారుల సౌలభ్యం కోసమే అందుబాటులోకి ఆటో ప్రో సేవలు.. లివాణిజ్య వ్యాపారాలలో మెట్రోపాలిటన్ నగరాలకు ధీటుగా ఖమ్మం సిటీ.. లిబిసంస్థ అధినేతలు అబ్దుల్ అజీమ్, ఆఫ్రోజ్, జహీర్ లను అభినందించిన మంత్రి తుమ్మల. వాణిజ్య, వ్యాపారాల రంగాలలో మెట్రో పాలిట నగరాలకు దీటుగా ఖమ్మం సిటీ నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.. బుధవారం ఖమ్మం నగరంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో ఆటో ప్రో కార్ యాక్సరీస్ నూతన షో రూమ్ మంత్రి తుమ్మల ప్రారంభించి మాట్లాడారు.. వినియోగదారుడు తన కారు కొనుగోలు చేస్తే గత 15 ఏండ్ల క్రితమే విజయవాడ హైదరాబాద్ నగరాలకు వెళ్లి కారు లోపల విడిభాగాలు, యాక్సరీస్ ఇతర ఖరీదైన వస్తువుల కొనుగోలు కోసం పొరుగు రాష్ట్రమైన విజయవాడ, తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లేవారని, వినియోగదారుల సౌలభ్యం కోసంకార్ ఇన్ ఆటోమార్ట్ సంస్థ అధినేత మహమ్మద్ అజీమ్ అనేక షోరూం లను స్థాపించి, వందలాదిమంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా వినియోగదారుల ఆర్థిక వ్యయ, సమయాభావనలకు చెక్ పెట్టారని ఈ సందర్భంగా మంత్రి గుర్తు చేశారు.. ఆటో ప్రో సంస్థ, యువర్ కార్.. అవర్ ఫ్యాషన్... అనే ట్యాగ్ లైన్ తో మార్కెట్లోకి నూతన షో రూమ్ ను అందుబాటులోకి తెచ్చిన సంస్థ అధినేతలు అబ్దుల్ అజీమ్, ఆఫ్రోజ్, జహీర్ లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభినందించారు. తొలుత రిబ్బన్ కట్ చేసి షో రూమ్ ను ప్రారంభించగా, షోరూమ్ అధినేతలు మంత్రి తుమ్మలను పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు.. అనంతరం షోరూమ్ అధినేత మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ... 2013 నుంచి ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ ఎదురుగా తమ షోరూంను ప్రారంభించి సేవలను అందిస్తూ వస్తున్నామని, అప్పటి నుంచి 2023 వరకు ఎస్ ఆర్ అండ్ బిజీఎన్ఆర్ కాలేజ్ ఎదురుగా మేము షోరూం నిర్వహించామని, కార్ ఇన్ ఆటో మార్ట్ ను ఒక బ్రాండ్ వలె నేటి వరకు వినియోగదారులకు అందుబాటులో ఉన్నామని, వినియోగదారుల సేవల లభ్యతతో తాము తమ బ్రాంచులను విస్తరింప చేసుకోవడం జరిగిందని, అందుకు వినియోగదారులకు కృతజ్ఞతలు తెలుపు తున్నామని ఆయన అన్నారు. ఎస్ ఆర్ అండ్ బిజి ఎన్ ఆర్ ఎదుట ప్రాంతం నుంచి తమ షో రూమ్ ను శ్రీ శ్రీ సర్కిల్ కు మార్పడం జరిగిందని, వినియోగదారులకు సేవ చేయాలని ఆలోచనలతోనే మరల ఖమ్మం బై పాస్ రోడ్ వద్ద చెన్నై షాపింగ్ మాల్ ఎదుట మరో ఆటో ప్రో షో రూమ్ ను మంత్రి తుమ్మల చేత ప్రారంభింపచేయడం సంతోషదాయకమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయాలని లక్ష్యంతో ఈ ప్రాంతంతో మాకు ఉన్న అనుబంధాన్ని తిరిగి గుర్తు చేసుకుంటూ.. తమ సేవలంత్ పునరుద్ధరించాలనే ఆలోచనతో షోరూంను ప్రారంభించామని తెలిపారు.. ముఖ్యంగా ఘట్టయ్య సెంటర్, బ్యాంక్ కాలనీ, వీడియోస్ కాలనీ, రమణగుట్ట, రాపర్తి నగర్, మామిళ్లగూడెం, ఏరియా లలో తమకు కస్టమర్ సపోర్ట్ ఉందని, అందుకే ఇదే ప్రాంతంలో మిడిల్ పాయింట్ వలె ఖమ్మం కొత్త బస్టాండ్ సమీపంలో ఈ షో రూమ్ లో ఏర్పాటు చేసుకోవడం తు భగవత్రుణామని అన్నారు. వినియోగదారుల సపోర్ట్ తోనే వారికి సేవ చేసే భాగ్యం మాకు కలగడం సంతోష దాయకమన్నారు. ఈకార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, కార్పొరేటర్లు కమర్తపు మురళి, ఆలియా షౌకత్ అలీ, రోహిణి, మిక్కిలినేని మంజుల, కన్నం వైష్ణవి ప్రసన్నకృష్ణ,రాపర్తి శరత్, ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ పాటిబండ్ల సుదర్శన్, పారుపల్లి నాగేశ్వరరావు, డాక్టర్ పులిపాటి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ అత్రిఫ్, చోటబాబా, ముస్తఫా, నసీమ్, వసీం, తహసీన్ అలీ, అంజద్ అలీ, . మజీత్, ఎం.ఎ. వాహీద్, సీనియర్ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, జానిపాషా, తెరాస నేత ఎం డి ఖమర్, గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అధినేత ఇర్షద్, నాసర్ భాయ్, అస్వాన్, ఖదీర్, కాంగ్రెస్ నాయకులు సలీం,జర్నలిస్ట్ అంజద్, ఖైసర్ తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావుపేట మండల ప్రజలకు పోలీస్ వారి హెచ్చరిక...

రాబోయే రెండు మూడు రోజులు వర్షాలు ఎక్కువగా ఉండటం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... అశ్వారావుపేట ఎస్ఐ టి.యయాతి రాజు...




పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వారావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూలై 23 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం పోలీస్ వారి హెచ్చరిక రానున్న రెండు మూడు రోజుల్లో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వారావుపేట ఎస్ఐ యయాతి రాజు ప్రజలకు సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటికి రావద్దని తెలిపారు. అలాగే చిన్న పిల్లలు కాలువలు దగ్గరికి అధికంగా నీళ్లు పారే డ్రైనేజీల దగ్గరికి చిన్న పిల్లలను వెళ్లకుండా చూసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. అధిక వర్షాలతో వాగులు వంకలు, ఉప్పొంగినప్పుడు వాటిని దాటి ప్రయాణించకూడదు ముఖ్యంగా రైతులు పొలాల దగ్గరికి వెళ్లేటప్పుడు వర్షం కారణంగా వాగులు పొంగి ప్రవహించే ప్రమాదం ఎక్కువగా ఉండటం వలన వాటిని దాటి ప్రయత్నాలు చేయొద్దని ప్రమాదాల బారిన పడతారని రోడ్లపై వరద నీరు ఎక్కువగా ప్రవహిస్తే ఆ మార్గంలో రాకపోకలు నివారించాలని పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. విద్యుత్ రహదారుల వద్ద ఐరన్ కరెంటు స్తంభాలు తీగలు ఐరన్ వైర్లు తడిగా ఉండే అవకాశం ఉండటంతో వాటిని పట్టుకోవడం లాంటి చేయవద్దని సూచించారు అలాగే తీవ్ర వర్షాలు కారణంగా పాత ఇల్లులు కూలే ప్రమాదం ఉన్నందున అటువంటి ఇళ్లను ముందుగానే ఖాళీ చేయాలని సూచించారు.మండల ప్రజలు ప్రమాదకర పరిస్థితుల్లో 100 డయల్ చేయండి అశ్వారావుపేట పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా ఎస్ఐ కోరారు...సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 8712682062-8712682063- స్టేషన్ నెంబర్

# రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలను రాజకీయాల నుంచి బహిష్కరించాలి

- స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఆ రెండు సామాజిక వర్గాల చేతిలోనే అధికారం
- ఎన్టీఆర్ దగ్గర నుంచి వైఎస్ జగన్ వరకు అందరూ బడుగులను మోసం చేసిన వారే
- వచ్చే ఎన్నికల్లో ఈ రెండు సామాజిక వర్గాల నుంచి ఒక్కరు కూడా చట్ట సభల్లో అడుగు పెట్టకూడదు
- అన్ని సామాజిక వర్గాలను ఏకం చేసి బడుగులను రాజ్యాధికారం వైపు నడిపించే బాధ్యత బీసివై పార్టీది
- త్వరలో బీసివై భరోసా యాత్ర ద్వారా సామాజిక వర్గాల ఏకీకరణ
- బీసివై పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పార్టీ అధినేత రామచంద్రయాదవ్ రణనినాదం

పొలిటికల్ పవర్ %ఒ% పిఎన్ 9టీవీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ బ్యూరో పసుపులేటి ఉమాశంకర్! రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలను రాజకీయాల నుంచి బహిష్కరించాలని బీసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం విజయవాడలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో భారత చైతన్య యువజన పార్టీ రెండవ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలను బీసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన కీలక ప్రసంగం చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాష్ట్రంలో రెడ్డి, కమ్మ సామాజిక వర్గాలే అధికారాన్ని అనుభవిస్తున్నాయన్నారు. ఆ రెండు కులాలు మాత్రమే ఈ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని ఏలుతున్నారని తెలియజేశారు



# ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

పాల్గొన్న టి. సాయిచరణ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు



పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం, మల్కమియాన్ పల్లి గ్రామం. వసురాం తండా కు చెందిన పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ.1.20,000/-, విలువగల ఎల్ఓసి నీ బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇటీవల అనారోగ్యాన్ని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి నీ, ఎల్ఓసి మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన, ఆయన ప్రభుత్వం తరఫున 1లక్షా 20 వేల రూపాయల విలువగల ఎల్ఓసి నీ, మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు. తమ వైద్య సేవ కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి, బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు టి.సాయి చరణ్ రెడ్డి, జిల్లా దిశా కమిటీ మెంబెర్ మూడవత్ రవి నాయక్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ ను కలిసిన నాయకులు



పొలిటికల్ పవర్:దాచేపల్లి మున్సిపాలిటీ కినూతనంగా బాధ్యతలు తీసుకున్న కమిషనర్ వెంకటేశ్వర్లను కూటమి నాయకులు కలవడంజరిగిందితదుపరి ఆయన్ను శాలువాతోఘనంగా సన్మానం జరిగిందిఅనంతరం పలు అంశాలపైచర్చించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు ఇంచార్జ్ కూరాకులనాగేశ్వరరావు బండ్ల ప్రభుదాసు బండ్ల కృపారావు దుర్గారావు బండ్ల సైదయ్య హఫీజ్ ఫ్యూజన్ తదితరులు పాల్గొన్నారు



# కొట్నపల్లి క్వారీ పై తూతుమంత్రంగా నోటీసులు

## గిరిజన ప్రజలకు నష్టం కలిగించే క్వారీ నీ శాశ్వతంగా నిలిపివేయాలి. బీజేవైఎం అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షుడు కొండబాబు :

పొలిటికల్ పవర్ పి ఎన్ నైన్ టివి అల్లూరి సీతారామరాజు జిల్లా బ్యూరో పిఎన్ మూర్తి. అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల పరిధిలో గల కొట్నపల్లి క్వారీ వలన 10 గ్రామాల గిరిజన ప్రజలకు తీవ్రం నష్టం వస్తుందని ప్రజలు గత ఏడాది నుండి ఆందోళన చేస్తున్నారు, పత్రికలలో ఎన్నో కథనాలు ప్రచురించిన తర్వాత రెవిన్యూ అధికారులు తూతూ మంత్రంగా తాత్కాలిక నిలుపుదల చేస్తున్నట్టు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు ఆరోపించారు. క్వారీ శాశ్వతంగా మూసివేయాలి,క్వారీ వల్ల ప్రజలకు జరిగిన నష్టాన్ని రెవెన్యూ అధికారులే గుర్తించి క్వారీ బాధిత గ్రామాల ప్రజలకు నష్టపరిహారం ఇప్పించాలని కొండబాబు అన్నారు. ఎగ్రిమెంట్ ప్రకారం పంచాయితీకి చెల్లించాల్సిన డబ్బు తక్షణమే చెల్లించాలి,ప్రభుత్వ అనుమతులను ఉల్లంఘించి నిర్వహించిన అక్రమ మైనింగ్ పై ప్రశ్నించిన బాధితులపైనా,వాటిని నిజాయితీగా భాహ్యప్రపంచానికి తెలియాజేసిన మీడియా ప్రతినిధులు పైనా బనాయించి అక్రమ కేసులను ఎత్తివేయాలి,కష్టం విలువ తెలియని సులువుగా సంపాదనకు (ఈజీమనీ) కి అలవాటుపడిన పాలకులు ,అధికారులు, కొందరి వల్లనే ఈ క్వారీ కొనసాగుతుందనీ వాస్తవానికి క్వారీ కాలపరిమితి ఎపుడో ముగిసిందని నీరు,వాయు కాలుష్యం అయ్యిందని, గిరిజన రైతులు పండించిన వివిధ వాణిజ్య పంటల నష్టం విపరీతంగా జరుగుతుందని,వ్యక్తిగత ఆస్తులు నష్టం జరిగిందని.ఇంకా ఆరోగ్య సంబంధిత సమస్యల కూడా తలెత్తుతుందనీ ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తాత్కాలికంగా క్వారీ నిలిపివేస్తున్నట్టు తూతూ మంత్రం గా నోటీసులు జారీ చేయడం, సరికాదని కొన్ని రోజులు తరువాత క్వారీ నీ యధావిధిగా కొనసాగిస్తారని ఇలాంటి డ్రామాల్ని చాలా చూశామని విమర్శించారు.పాలకులు ,అధికారులుఅండతో క్వారీ ఇప్పుడు దాకా తప్పుడు అనుమతులతో కొనసాగించారని ఇప్పటికైనా గిరిజన ప్రజలకు విముక్తి కోసం శాశ్వతంగా నిలిపివేయాలనీ లేదంటే రాబోయే రోజుల్లో ఇంకా పెద్ద ఎత్తున ఉద్యమాలు, ఆందోళనలు చేస్తామని



బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గెమ్మెలి కొండబాబు హెచ్చరించారు.



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, బుధవారం రోజు పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. పెద్దమందడి మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన సూర లక్ష్మయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి కుమారుడు వెంకటస్వామితో ఆయన మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్దమందడి ఎంపిటిసి సభ్యురాలు చెన్నమ్మ, భర్త పుల్లన్న లు ఇటీవల అస్వస్థతకు గురయ్యారని తెలుసుకున్న ఎమ్మెల్యే ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారిని బుధవారం పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. పెద్దమందడి మండల మాజీ జెడ్పిటిసి సభ్యులు కొమ్ము వెంకటస్వామి తండ్రి ఇటీవల మృతి చెందడంతో బుధవారం ఆయన పెద్దమందడి మండల కేంద్రంలోని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత కొన్ని రోజుల్లో అస్వస్థతకు గురై ఉన్నాడని కోలుకోకపోవడంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వివరించారు. అనంతరం పెద్దమందడి మాజీ సర్పంచ్ వెంకటస్వామి ఇంట్లో తేనేటి విందుకు హాజరయ్యారు. గత పది రోజుల క్రితం కుడికాలకు గాయమై ఇంటికి పరిమితమైన మణిగిల్ల శివ యాదవ్ ను పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.




ఈ కార్యక్రమంలో.. జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టీ.సాయి చరణ్ రెడ్డి, మాజీ ఎంపీపీ. టీ.రఘుప్రసాద్, సింగిల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్, మాజీ ఎంపిటిసి లు.. రామ్ చంద్రయ్య గౌడ్, నర్సింహా రెడ్డీ, మాజీ జడ్పీటీసీ కె.వెంకట్ స్వామి, గ్రామ మాజీ సర్పంచ్ కె.వెంకట్ స్వామి, అల్వాల మాజీ ఉపసర్పంచ్ సుదర్శన్ రెడ్డి, టైలర్ రవి, ఐ.ప్రవీణ్ రెడ్డి, రాఘవేందర్, అమ్మ పల్లె బాలు, మనిగిల్ల రాము యాదవ్, గట్టు రాజశేఖర్, తదితరులు పాలుగోన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ స్కామ్‌లో జీడీమెట్లా పోలీస్ నాబ్ నిందితుడు జైలు పాలు..

క్రైమ్ నెంబర్ 695/202514/07/2025 న, థాయిలామ్ రమేష్ పేరుతో ఒక వ్యక్తి, గిరి నగర్, జీడిమెట్లా అధ్యక్షుడు ఎస్/ఓ కృష్ణయ్య జీడిమెట్లా పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చి బోడిమి శెట్టి హరిబాబుపై ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో, ఖుత్బుల్లపూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సహాయకుడిగా పనిచేస్తున్న హరిబాబు అతని నుండి 1,00,000/- మొత్తాన్ని వసూలు చేశాడని, ప్రభుత్వ గృహనిర్మాణ పథకం కింద డబుల్ బెడ్ రూమ్ ఇంటిని ఇప్పిస్తానని పేదమైన హరి బాబు డప్పును హామీ ఇచ్చాడు. ఏదేమైనా, హరిబాబు డబ్బును తిరిగి ఇవ్వలేదు లేదా వాగ్దానాన్ని నెరవేర్చలేదు, తద్వారా అతన్ని మోసం చేశాడు. 83 మంది ఇతర వ్యక్తులు అదేవిధంగా మోసం చేయబడ్డారని, ప్రతి వ్యక్తి సుమారు,1 లక్ష చెల్లించారు. వసూలు చేసిన డబ్బుతో, హరిబాబు ఖుతుబుల్లపూర్ లోని రెడ్డి నగర్ కాలనీలో ఒక ఇంటిని నిర్మించాడని ప్రస్తుతం బాధితుడు ఆరోపించారు, ఫిర్యాదు యొక్క కంటెంట్ ఆధారంగా, తగిన విభాగాల ప్రకారం జీడిమెట్లా పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు నమోదు చేయబడింది, దర్యాప్తులో, ఎనిమిది మంది బాధితుల ప్రకటనలు నమోదు చేయబడ్డాయని,అలాగే వీడియో ఆధారాలు సేకరించబడ్డాయి, వీటిలో ఒక బాధితుడు డబ్బును హరిబాబుకు అప్పగించిన ఫుటేజీతో సహా బుధవారం నిందితుడు హరిబాబును పట్టుకున్నారు, నేరం యొక్క కమిషన్‌లో ఉపయోగించిన ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు న్యాయస్థానం ముందు పోలీసులు హాజరపరిచారు .




# మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అరకొర చిన్నారుల వ్యాక్సిన్ 10 గంటల నుంచి 1:00 కి ముగింపు

పొలిటికల్ పవర్ పీ ఎన్ 9టీవీ అల్లూరి సీతారామరాజు జిల్లా బ్యూరో పి ఎల్ మూర్తి,, అల్లూరి జిల్లా పాడేరు న్యూస్:.కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకునీ గర్భిణీ స్త్రీలకు, చిన్నారులు ఎటువంటి రోగాల బారిన పడకుండా ఉండేందుకు గాను వారంలో బుధవారం, శనివారం సబ్ - సెంటర్స్ లో అంగన్వాడీ కేంద్రాలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన వ్యాక్సిన్ మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అరకొరగానే చేస్తునా సంఘటన వెలుగులోకి వచ్చింది. ఈ నెల 23 న బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న సబ్ - సెంటర్స్ లో ఉదయం 10 గంటల నుంచి 1 గంట వరకు మాత్రమే చేశారు. వాస్తవానికి వ్యాక్సిన్ సాయంత్రం 4 గంటల వరకు చేయాలి అదేమీ కాదని ముందుగానే దుకాణం సర్దేసిన పరిస్థితి.... మరో విషయం ఏమిటంటే వ్యాక్సిన్ రోజు ముందుగానే దుకాణం సర్దేసిన 2 గంటలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ రీటాన్ చేయడం విలేకర్ల కంట పడింది. ఇదేంటి 4 గంటల వరకు చేయాల్సిన వ్యాక్సిన్ 2 గంటలకే తీసుకొస్తున్నారని అడిగితే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ మీటింగ్ ఉందని చెప్తూ లోపలికి పారిపోయిన పరిస్థితి. స్టాఫ్ మీటింగ్ కోసం చిన్నారులు, గర్భిణీ స్త్రీలకు వేయాల్సిన వ్యాక్సిన్ సజావుగా వేయకుండా గాలికి వదలేయవచా...? అనేది ప్రశ్న...? గిరిజన ప్రాంతాల్లో వ్యవసాయ పనులు ముమ్మరంగ చేస్తున్న సమయం ఉదయాన్నే అందరికీ సాధ్యం కాదు. ఇది తెలిసి కూడా వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం కొసమెరుపు. వారం పాటి మిగతా రోజులు కాదని బుధవారం వ్యాక్సిన్ రోజు సమావేశాలు పెట్టుకోవచ్చా...? వ్యాక్సిన్ తీసుకున్న గర్భిణీ స్త్రీలు కావచ్చు, చిన్నారులు కావచ్చు అబ్జర్ వేశాన్లో ఉండాలి. పొరపాటున వైద్య సిబ్బంది ముందుగానే వెళ్ళిపోతున్న సందర్భంలో జరగరానిది జరిగితే బాధ్యులు ఎవరు...? గతంలో అనేక చోట్ల వ్యాక్సిన్ వికటించి చిన్నారులు మృతి చెందిన పరిస్థితి లేక పోలేదు. ఇంత నిర్లక్ష్యంగా ఉండడం, వ్యాక్సిన్ రోజు స్టాఫ్ మీటింగ్ ఉందని చెప్పి వెనక్కి రప్పించిన వారి పై చర్యలు తీసుకుంటారో...? లేదో వేచిఉండాల్సి ఉంది.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వివరణ :

ఇదే అంశం పై అల్లూరి జిల్లా, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విశ్వేశ్వర నాయుడునీ వివరణ కోరగా... ముందుగానే (2గంటలకు) వ్యాక్సిన్ ముగిస్తే తప్పేముందని, వేసిన వ్యాక్సిన్ వల్ల ఎవరికెమైన జరిగిందా..? బుధవారం స్టాఫ్ మీటింగ్ పెట్టకూడదని రూల్ ఏమైనా ఉందా...? సిబ్బంది ఇష్టం అని వివరణ ఇవ్వడం జరిగింది.. కాకపోతే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కూడా సిబ్బంది తప్పులను వెనకేసి వస్తున్నారంటే వైద్య ఆరోగ్య శాఖ వ్యవస్థ గిరిజన ప్రాంతంలో గిరిజనులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తున్నారో దీని బట్టి అర్థం చేసుకోవాలి.









# సుపరిపాలన తొలి అడుగు

పొలిటికల్ పవర్:రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న, "సుపరిపాలనలో - తొలి అడుగు" కార్యక్రమం. గౌరవనీయులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి ఆశీస్సులతో , ఈరోజు పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, దాచేపల్లి మున్సిపాలిటీ, 81వ బూత్ కన్వీనర్ వట్టేపు సుందరావు గారు ,నర్ర పుల్లయ్య గారి (యూనిట్ ఇన్చార్జి) ఆధ్వర్యంలో "సుపరిపాలన - తొలి అడుగు " కార్యక్రమం , నిర్వహించటం జరిగినది.. కూటమి ప్రభుత్వం ఏర్పడి, సంవత్సరం అయినా సందర్భంగా, గురజాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, మరియు సంక్షేమ కార్యక్రమాలను, ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు.



పొలిటికల్ పవర్
సమగ్ర జాతీయ తెలుగు దిన పత్రిక
Cell : 7780443591, www.politicalpower.in, e-mail : politicalpower2021@gmail.com


# ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేసే వారధి జర్నలిజం

**డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**
**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**
**జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది.**
**జర్నలిస్టుల వృత్తి వెలకట్టలేనిది.**
**సమాజాన్ని చైతన్య పరిచే శక్తి జర్నలిజానికి ఉంది.**

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరోవనపర్తి మండలం చిట్యాల రోడ్డు దేశినేని ఫంక్షన్ హాల్ లో తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా తృతీయ మహాసభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల




చిన్నారెడ్డి పాల్గొనడం జరిగింది. జిల్లెల్ల చిన్నా రెడ్డికి జర్నలిస్టుల సంఘం సభ్యులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ... టీవీ లు మారుమూల ప్రాంతాలకు రాని సమయంలో అత్యధికంగా రేడియో వినియోగంలో ఉన్న సమయంలో రేడియో లో వార్తలను కూడా జర్నలిస్టులే చేరవేసేవారని అన్నారు. జులై 23 రేడియో దినోత్సవం అని తెలిపారు. వనపర్తి గడ్డ రాజకీయంగా గాను, విద్యాపరంగా గాను మంచి మేధావులు ఉన్న ప్రాంతం అని తెలిపారు. రోగికి డాక్టర్ వైద్యం చేసి తన రోగాన్ని నయం చేసి సమాజంలో బ్రతకడానికి ఏ విధంగా జీవం పోస్తారో నేటి సమాజాన్ని మేల్కొలిపి సమాజాన్ని బ్రతికించి, సమాజాన్ని చైతన్యపరిచే వృత్తి జర్నలిజం అని అన్నారు. రైతు కష్టాన్ని వెలకట్టలేం కాబట్టి రైతువద్ద కొనుగోలు సమయంలో రైతులు పండించే వరి ధాన్యం తడవడం, మొలకెత్తడం, ధాన్యం రంగు మారడం, గన్ని బ్యాగుల కొరత మొదలైన సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడంతో సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం ప్రతి ధాన్యం గింజ కొనడానికి సహకరించినందుకు ప్రతి రైతు తరఫున జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలియజేశారు.




పాఠశాలలో, కాలేజీలో అత్యధిక ఫీజులు వసులు చేస్తున్నారని అనేక పత్రికల్లో చూస్తూనే ఉన్నాం కాబట్టి జర్నలిస్టులు పాఠశాలకు, కాలేజీలకు వెళ్లి ఎందుకు అధిక ఫీజులు వసూలు చేస్తున్నారో కారణాలు తెలుసుకొని ప్రభుత్వం అధికారుల దృష్టికి తీసుకుపోతే ఖచ్చితంగా చర్యలు తీసుకుంటారని ఆ విధంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఏ సమయంలోనైనా రోడ్డు ప్రమాదం జరిగిన ఆ సమయంలో కుటుంబాన్ని వదిలి వెళ్లి సమాచారాన్ని సమాజానికి తెలియజేస్తారు కాబట్టి జర్నలిస్టుల వృత్తి వెలకట్టలేనిదని అన్నారు. నేటి కాలంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు మధ్యానికి, సారా కు బానిసలు అవుతున్నారు. బెల్ట్ షాపుల నిర్మూలనకు జర్నలిస్టులు అనేక కథనాలతో సమాజాన్ని చైతన్య పరచాలని సూచించారు. కృష్ణ ఉపనదులు అయినాతుంగభద్ర, బీమా వరదల వల్ల కృష్ణానది నిండుగా పారుతూ వృధాగా దిగువన గల సముద్రానికి వదులుతున్నారు. కృష్ణ పరివాహక ప్రాంతాలలో కృష్ణ నీళ్లను వదులుతే చెరువులు, కుంటలు నిండి రైతులు పంటలను సాగు చేస్తారు కావున జర్నలిస్టులు అధికారులకు తెలియజేస్తే కృష్ణ నీళ్లు సాగులోకి తేవడంతో ప్రాంతం సస్యశ్యామలంగా ఉంటుందని అన్నారు. సమాజ సమస్యలనే కాకుండా జర్నలిస్టుల సమస్యలైన ఇండ్ల స్థలాలు , ఇల్లు, ఆహార భద్రత, పెన్షన్, జర్నలిస్టుల పిల్లల చదువుల సమస్యలను పరిష్కరించడానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. జర్నలిస్టుల సంఘ సభ్యులు చిన్నారెడ్డిని పూల బొకే ఇచ్చి శాలువా కప్పి జ్ఞాపికను అందజేశారు.సీనియర్ జర్నలిస్టులను చిన్నారెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, రాష్ట్ర మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మర్ మియా, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రోహిత్, వనపర్తి యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ రాగి అక్షయ్, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ ఇర్ఫాన్, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి మండలం ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాగి వేణు, జానంపేట నాగరాజు, నరేష్ గౌడ్, పాండురావు, సురేష్ గౌడ్, నందిమల్ల రాము సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ గట్టు రాజు తదితరులు పాల్గొన్నారు.




# విలువలతో కూడిన జర్నలిజం అవసరం

## ప్రతి ఒక్క జర్నలిస్టుకు సొంతిల్లు, ప్రమాద బీమా ప్రెస్ క్లబ్ ఏర్పాటు..

-ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో
సమాజంలో జర్నలిస్టులకు, జర్నలిజానికి ఎంతో గౌరవం ఉందని, విలువలతో కూడిన జర్నలిజం నేటి సమాజానికి అవసరమని ఒక్క జర్నలిస్టు తప్పు చేసిన జర్నలిజానికే అది మచ్చలా మారుతుందని జర్నలిస్టులు నిజా నిజాలను ఎత్తిచూపుతూ నిక్కచ్చి వార్తలు రాయాలని, జర్నలిజం విలువలు కాపాడేందుకు ప్రతి జర్నలిస్టు కృషి చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి జిల్లా చిట్యాల రోడ్డులోనీ దేశినేని ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (ఐ జె యు) తృతీయ మహాసభలకు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. కొందరు జర్నలిస్టులు నాయకుల గుర్తింపు కోసం వెంపర్లాడతారని జర్నలిజం అనేది పార్టీలకతీతంగా పనిచేస్తూ నిజాలను నిర్భయంగా రాయాలన్నారు. వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి గురించి ఎవ్వరు కూడా ఆహా ఓహో వార్తలు రాయాల్సిన అవసరం లేదని, ప్రభుత్వం పథకాల మంచిని మంచిగా చెడును చెడుగా రాస్తే చాలు అన్నారు. వ్యక్తులపై ఉన్న వేదాభిప్రాయాలను వ్యక్తిగతంగానే ఉండనివ్వలని జర్నలిజన్లో వ్యక్తిగత వ్యత్యాసాలకు తావివ్వకుండా వార్తలు రాస్తే బాగుంటుందని ఆయన సూచించారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేసేలా వార్తలుండాలని ఆయన కోరారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక




మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి బాధ్యతలు చేపట్టారని జర్నలిజానికి రాష్ట్ర సర్కార్ పూర్తిస్థాయి గుర్తింపునిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని జర్నలిస్టులకి ఎలాంటి ఇబ్బంది రాకుండా తాను చూసుకుంటానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వటం తో పాటు ఇంటి నిర్మాణాలు చేపడతామన్నారు. ప్రతి జర్నలిస్టుకు ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయిస్తామన్నారు. వనపర్తి నియోజకవర్గం గత 60 ఏళ్ల నుంచి అభివృద్ధిలో ముందుందని ఆయన అన్నారు. రాజావారి కాలంలోనే వనపర్తి పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఉండేదని, ఆ కాలంలోనే అన్నదాతల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సప్త సముద్రలు నిర్మించిన చరిత్ర వనపర్తి నియోజకవర్గంకు ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో ఈ మహాసభలు నిర్వహించి ముఖ్యఅతిథిగా హాజరైన సంఘం రాష్ట్ర అధ్యక్షులు విరహత్అలీ గారిని అభినందిస్తూ ఆయన సన్మానించారు. తాను పదవిలో ఉన్నంతకాలం జర్నలిస్టులకు అండగా ఉంటానని.. ఎక్కడ ఏ సమస్య ఉన్న మండలాల వారిగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రతి మండలంలోనూ జర్నలిస్టులకు ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత తనదేనని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు జిల్లాలోని ఆయా మండలాల ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టాల్లో కూరుకుపోయిన ఆర్ టీ సి కి లాభాలు చేకూర్చింది కాంగ్రెస్

## మహాలక్ష్మీ పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించింది వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘారెడ్డి

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో డిసెంబర్ 9, 2023 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ప్రారంభించి నేటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళలకు సన్మాన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత ప్రభుత్వము తెలంగాణ సెంటిమెంట్ మీద అధికారం పొంది ఆర్టీసీని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీకి పూర్వవైభం తీసుకురావడంతో పాటు మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. తద్వారా 2023 డిసెంబర్ 9 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, ఇందుకు ప్రభుత్వం తరపున ఆర్టీసీకి రూ. 6680 కోట్లు విడతల వారిగా చెల్లించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి ఆక్యుపెన్సీ పెరిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వనపర్తి బస్ డిపో ద్వారా 2014 నుండి 2023 వరకు ఆర్టీసీ రూ. 57 లక్షలు ఆర్జిస్తే, డిసెంబర్, 9 నుండి ఒక్క సంవత్సరంలోనే రూ. 12.4 కోట్లు, 2024-25 లో 23.09 కోట్లు, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు 7 కోట్లు లాభం ఆర్జించినట్లు తెలితాజేశారు. అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తున్నందుకు ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం, సోలార్ విద్యుత్ వంటి అన్ని పథకాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. రాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో వనపర్తి జిల్లాను సందర్శించనున్నారనీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసి ప్రాత.భోయసవం చేయనున్నారని తెలిపారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఏ కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు శ్రీలతరెడ్డి, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రతినిధులు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కమిషనర్ ను కలిసిన నాయకులు

పొలిటికల్ పవర్:దాచేపల్లి మున్సిపాలిటీ కినూతనంగా బాధ్యతలు తీసుకున్న కమిషనర్ వెంకటేశ్వర్లను కూటమి నాయకులు కలవడంజరిగిందితదుపరి ఆయన్ను శాలువాతోఘనంగా సన్మానం జరిగిందిఅనంతరం పలు అంశాలపైచర్చించి శు భాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జాకీర్ హుస్సేన్ పెదలాల టౌన్ మాబు తదితరులు పాల్గొన్నారు





# సుపరిపాలన తొలి అడుగు

పొలిటికల్ పవర్:రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న, "సుపరిపాలనలో – తొలి అడుగు" కార్యక్రమం. గౌరవనీయులు శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారి ఆశీస్సులతో , ఈరోజు పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, దాచేపల్లి మున్సిపాలిటీ, ఐదవ వార్డు , బొమ్మిరెడ్డి నారాయణ గారి (యూనిట్ ఇన్చార్జి) ఆధ్వర్యంలో "సుపరిపాలన – తొలి అడుగు " కార్యక్రమం , నిర్వహించటం జరిగినది.. కూటమి ప్రభుత్వం ఏర్పడి, సంవత్సరం అయినా సందర్భంగా, గురజాల నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, మరియు సంక్షేమ కార్యక్రమాలను, ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించడం జరిగినది.

ఈ కార్యక్రమంలో బొమ్మిరెడ్డి నారాయణ బొమ్మిరెడ్డి వెంకటేష్, శీలంనరసింహారావుబొ మ్మిరెడ్డి లక్ష్మీనారాయణకూటమి నాయకులు ,కార్యకర్తలు, మహిళలు, యువకులు, పాల్గొన్నారు



# హైదరాబాద్ ట్రాఫిక్‌కు శాశ్వత పరిష్కారం!

## – బాచుపల్లి-గండిమైసమ్మ 6 లైన్ల హైవే
## – శివారు ప్రాంతాలకు కొత్త రూపు!




పొలిటికల్ పవర్ అండ్ పీవీ టీవీ: ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్స్ బ్యూరో – యామల రామమూర్తి: హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో తీవ్ర ట్రాఫిక్ రద్దీతో అల్లాడుతున్న ప్రజలకు శుభవార్త! రాష్ట్ర ప్రభుత్వం బాచుపల్లి-గండిమైసమ్మ మార్గంలో భారీ 6 లైన్ల హైవే నిర్మాణానికి సన్నాహాలు చేస్తోంది. ఈ ప్రాజెక్టుతో కేవలం ట్రాఫిక్ కష్టాలే కాకుండా, ఈ ప్రాంతంలోని కనెక్టివిటీ, ఆర్థిక కార్యకలాపాలు కూడా గణనీయంగా మెరుగుపడనున్నాయి.

ప్రాజెక్టు కీలక వివరాలు ఒక చూపులో:మార్గం: బాచుపల్లి నుండి గండిమైసమ్మ వరకు.పొడవు: 6.9 కిలోమీటర్లు.నిర్మాణ వ్యయం: రూ. 135 కోట్లు (అంచనా).

శంకుస్థాపన లక్ష్యం: సెప్టెంబర్ మొదటి వారం, 2025.ప్రధాన లక్ష్యం: ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, ప్రయాణ సమయాన్ని ఆదా చేయడం, కనెక్టివిటీని మెరుగుపరచడం.

మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం: భూసేకరణ వేగవంతం!రంగారెడ్డి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఈ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ, అటవీ భూముల బదలాయింపు పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

సచివాలయంలో జరిగిన సమీక్షలో, అటవీ భూముల బదలాయింపుతో పాటు, రైతులు, స్థానికుల భూములకు సకాలంలో పరిహారం అందించడంపై దృష్టి సారించాలని సూచించారు.

ఎందుకు ఈ హైవే? ప్రాముఖ్యత ఏమిటి? ప్రస్తుతం మియాపూర్ నుండి గండిమైసమ్మ వరకు (ఇంటర్మీడియట్ రింగ్ రోడ్డులో భాగం) ఈ మార్గం కేవలం రెండు నుండి నాలుగు వరుసలు మాత్రమే ఉంది. ఈ రహదారి హైదరాబాద్–మెదక్–బోధన్ రోడ్డు స్టేట్ హైవే, %చీఎ%-9 మరియు %చీఎ%-44 లను కలుపుతుంది.

గత కొన్ని సంవత్సరాలుగా, బాచుపల్లి, బోరంపేట్, మల్లాంపేట్, ప్రగతినగర్, నిజాంపేట్ వంటి ప్రాంతాలు ఐటీ కారిడార్‌కు దగ్గరగా ఉండటంతో జనాభా విపరీతంగా పెరిగింది. అనేక అంతర్జాతీయ పాఠశాలలు, ఇంజినీరింగ్ కళాశాలలు మరియు పారిశ్రామిక యూనిట్లు ఈ మార్గంలో నెలకొన్నాయి. దీనివల్ల నిత్యం భారీగా వాహనాల రద్దీ పెరిగి, ట్రాఫిక్ జామ్‌లు, ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగానే 6 లైన్ రహదారిని ప్రతిపాదించారు.

లాభాలు ఎవరికి? ప్రయోజనాలు అపారం!ఈ నూతన 6 లైన్ల రహదారి అందుబాటులోకి వస్తే...రద్దీ లేని ప్రయాణం:లి మియాపూర్, బాచుపల్లి, నిజాంపేట్, మల్లాంపేట్, బోరంపేట్, గండిమైసమ్మ, బహదూర్‌పల్లి, దూలపల్లి, కొంపల్లి వంటి ప్రాంతాలకు చెందిన వేలాది మందిప్రజలు ఎలాంటి రద్దీ లేకుండా సులభంగా ప్రయాణించగలరు.

ప్రయాణ సమయం ఆదా:లి కూకట్‌పల్లి, మియాపూర్, బాచుపల్లి నుంచి ఐటీ కారిడార్‌కు వెళ్లే ఉద్యోగులకు ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.

మెరుగైన కనెక్టివిటీ: గండిమైసమ్మ జంక్షన్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు (%వా==%) వైపు వెళ్ళేవారికి ఇది కీలక మార్గంగా మారుతుంది. మల్లాంపేట్ వద్ద %వా==% ఎంట్రీ/ఎగ్జిట్ పాయింట్స్ నిర్మాణంతో అనుసంధానం మరింత మెరుగుపడుతుంది.ఆధునిక మౌలిక వసతులు: ఈ ప్రాజెక్టులో అధునాతన డ్రైనేజీ వ్యవస్థలు, సైకిల్ ట్రాక్‌లు, పాదచారుల నడక మార్గాలు కూడా భాగంగా ఉంటాయి, ఇది ట్రాఫిక్ రద్దీని తగ్గించడంతో పాటు రోడ్డు భద్రతను మెరుగుపరుస్తుంది.ముఖ్యంగా, బోరంపేట రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా 1.5 కి.మీ. దూరం రహదారి వెళు తుంది, దీనికి సంబంధించిన అటవీ భూముల బదలాయింపు ప్రక్రియ కీలకమైనది. ఈ విస్తరణ పనులు పూర్తయితే, ఈ ప్రాంతంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి, ప్రయాణ సమయం ఆదా కావడంతో పాటు, స్థానికంగా ఆర్థిక కార్యకలాపాలు కూడా పెరుగుతాయని అంచనా. హైదరాబాద్‌ను ఒక ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో ఈ ప్రాజెక్టు ఒక కీలక ముందడుగు కానుంది.

# పీర్జాదిగూడ కమాన్ వద్ద రోడ్డు గుంతలమయం వాహనదారులకు తీవ్ర అంతరాయం

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ ఆదేశాలతో అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య చర్యలు వాహనదారులకు వెసులుబాటు

పీర్జాదిగూడ :23 జూలై (పొలిటికల్ పవర్ న్యూస్) ఉపేందర్ కూరెళ్ళ పీర్జాదిగూడ కమాన్ సమీపంలో రోడ్డుపై ఏర్పడిన పెద్ద గుంత వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగించింది. ఈ గుంత కారణంగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఉదయం పీక్ అవర్‌లో వందలాది వాహనాలు నిలిచిపోయాయి. ఈ విషయం ట్రాఫిక్ శాఖ దృష్టికి వెళ్లిన వెంటనే ఘట్కేసర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రవీందర్ తక్షణమే స్పందించారు. ఆయన ఆదేశాల మేరకు అడ్మిన్ ఎస్ఐ మల్లయ్య మరియు ట్రాఫిక్ సిబ్బంది సంఘటితంగా స్పందించి, సంబంధిత ప్రాంతానికి చేరుకున్నారు. వారు రోడ్డులో ఏర్పడిన గుంతను తక్షణమే పూడ్చడం, అక్కడి వాటర్ లాగిన్‌ను శుభ్రపరచడం ద్వారా ట్రాఫిక్‌ను క్రమబద్ధంగా ప్రవహించేలా చేశారు. వాహనదారులు అధికారులు తీసుకున్న తక్షణ చర్యలను అభినందిస్తున్నారు. ఇటువంటి సమస్యలు మున్ముందు తలెత్తకుండా శాశ్వత పరిష్కారాలు తీసుకోవాలంటూ స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# విద్యా రంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## విజయవంతంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం

పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరోభారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో మదనపురం మండల కేంద్రం లోని ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలు కళాశాలలో బంధును విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు రాజ వర్ధన్ మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తయిన అయినా కూడా విద్యాశాఖకు మంత్రిని కేటాయించకపోవడం ఈ ప్రజా ప్రభుత్వానికి సిగ్గుచేటు అన్నారు. అదేవిధంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీమార్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని వారు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అదేవిధంగా ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని అదేవిధంగా గురుకుల పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా విద్యార్థుల చావుకు కారణం అవుతున్నారని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత బస్ పాస్



సౌకర్యం కల్పించాలని వారి డిమాండ్ చేశారు అదేవిధంగా హాస్టల్ విద్యార్థులకు మిస్ కాస్మోటిక్



చార్జెస్ పెంచి పేపర్ పలకడానికి మాత్రమే పరిమితం అన్నారు కానీ ఆచరణ సున్నా అన్నారు.



కానీ ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ప్రభుత్వ విధాన సమస్యలను పరిష్కరించకపోతే రాబోయే కాలంలో ఉద్యమాలను ఉధృతం చేసేందుకు ఎస్ఎఫ్ఐ కార్యకర్తలుగా ఉండుంటాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రాజవర్ధన్ మదనపురం మండలం కమిటీ నాయకులు, గణేష్, లక్ష్మణ్, రాంచందర్, మొగిలి విద్యార్థి విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు

# కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో కీలక పరిణామం



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో బుధవారంవిచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై రిప్లై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం.సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది ప్రభుత్వం. కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసిన వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. గత విచారణ సందర్భంగా... స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.




పొలిటికల్ పవర్



# గోధుమ రొట్టెల స్థానంలో జొన్న రొట్టెలు... ఇప్పుడు ట్రెండ్ ఇదే!



**గోధుమ రొట్టెల కంటే ఎక్కువ ప్రాచుర్యం పొందుతున్న జొన్న రొట్టెలు**

**రుచికి రుచి... ఆరోగ్యానికి ఆరోగ్యం... జొన్న రొట్టెలకు ఆదరణ**

**అనేక ప్రయోజనాలతో కూడిన జొన్న రొట్టెలు**

**గోధుమలకు బలవర్ధకమైన ఆహారంగా పేరుంది. అయితే, ఇప్పుడు ట్రెండ్ మారింది.. సంప్రదాయ గోధుమ రొట్టెలకు బదులుగా, పోషకాలతో నిండిన జొన్న రొట్టెలు విస్తృతంగా ప్రాచుర్యం పొందుతున్నాయి. రుచి మరియు ఆరోగ్యం రెండింటినీ అందిస్తున్న ఈ జొన్న రొట్టెలు ఎందుకు అంతగా ఆదరణ పొందుతున్నాయో తెలుసుకుందాం.**




1. గ్లూటెన్ రహితం: సున్నితమైన జీర్ణక్రియకు వరం ఆధునిక జీవనశైలిలో గ్లూటెన్ సెన్సిటివిటీ సమస్యలు చాలామందిని వేధిస్తున్నాయి. గోధుమలో ఉండే గ్లూటెన్ కొందరిలో ఉబ్బరం, అలసట, తలనొప్పి, అతిసారం మరియు మలబద్ధకం వంటి జీర్ణ సంబంధిత సమస్యలకు దారితీస్తుంది. జొన్న రొట్టెలు సహజంగా గ్లూటెన్ రహితమైనవి కాబట్టి, ఈ సమస్యలతో బాధపడేవారికి ఇవి ఒక గొప్ప పరిష్కారం. గ్లూటెన్ లేకపోవడం వల్ల జీర్ణక్రియ సులభతరం అవుతుంది, అనవసరమైన అసౌకర్యాన్ని తగ్గిస్తుంది.

2. అధిక ఫైబర్: బరువు నియంత్రణకు, మధుమేహ నిర్వహణకు కీలకం బరువు తగ్గాలనుకునే వారికి మరియు మధుమేహాన్ని నియంత్రించుకోవాలనుకునే వారికి జొన్న రొట్టెలు ఒక అద్భుతమైన ఎంపిక. జొన్నలో అధిక మొత్తంలో ఫైబర్ ఉంటుంది, ఇది త్వరగా కడుపు నిండిన అనుభూతిని కలిగిస్తుంది మరియు ఎక్కువసేపు ఆకలిని నియంత్రిస్తుంది. ఒక జొన్న రొట్టెలో 12 గ్రాముల కంటే ఎక్కువ ఫైబర్ లభిస్తుంది. దీనివల్ల అనవసరమైన స్నాక్స్ తినకుండా ఉండవచ్చు. మధుమేహ వ్యాధిగ్రస్తులకు, ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది, ఇది సమతుల్య శక్తి విడుదల అందిస్తుంది.

3. సులభమైన జీర్ణక్రియ... కడుపునొప్పి, ఉబ్బరం మాయం: చాలామంది గోధుమ రొట్టెలు తిన్న తర్వాత కడుపు భారంగా అనిపించడం లేదా ఉబ్బరంగా అనిపించడం వంటి సమస్యలను ఎదుర్కొంటారు. జొన్న రొట్టెలు తేలికగా జీర్ణమవుతాయి, దీనివల్ల భోజనం తర్వాత అసౌకర్యం గణనీయంగా తగ్గుతుంది. ఇది జీర్ణవ్యవస్థపై భారాన్ని తగ్గించి, ఆహారం సజావుగా జీర్ణం కావడానికి తోడ్పడుతుంది.

4. తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్... శక్తి స్థిరత్వానికి హామీ: జొన్నకు శుద్ధి చేసిన ధాన్యాలతో పోలిస్తే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ (%+×%) ఉంటుంది. తక్కువ %+×% కలిగిన ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి, ఇది శక్తి స్థిరంగా ఉండేలా చూస్తుంది మరియు అకస్మాత్తుగా వచ్చే శక్తి హెచ్చుతగ్గులు లేదా క్రాష్‌లను నివారిస్తుంది. ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యంగా ప్రయోజనకరంగా ఉంటుంది.

5. సహజ శక్తి మరియు రోగనిరోధక శక్తి పెంపు: జొన్న రొట్టెలు కేవలం ఫైబర్ మరియు గ్లూటెన్ లేకపోవడం మాత్రమే కాదు, ఇవి టానిన్లు, ఫినోలిక్ ఆమ్లాలు, ఆంథోసైనిన్లు, ఫైటోస్టెరాల్స్ మరియు పోలికోసానోల్స్ వంటి అనేక ఫైటోకెమికల్స్‌తో నిండి ఉంటాయి. ఈ సమ్మేళనాలు శక్తిని పెంచడమే కాకుండా, శరీరంలో మంటను తగ్గించి, ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది మెరుగైన పోషకాల శోషణకు దారితీస్తుంది మరియు రోజంతా నిరంతర శక్తిని అందిస్తుంది.సమగ్రంగా చూస్తే, జొన్న రొట్టెలు కేవలం బరువు తగ్గడానికి మాత్రమే కాకుండా, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, మధుమేహాన్ని నియంత్రించడంలో మరియు జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ ఆరోగ్య ప్రయోజనాలన్నీ జొన్న రొట్టెల ప్రజాదరణకు ప్రధాన కారణాలు. మీరు కూడా ఆరోగ్యకరమైన జీవనశైలిని కోరుకుంటే, జొన్న రొట్టెలను మీ ఆహారంలో చేర్చుకోవడం ఒక గొప్ప నిర్ణయం అవుతుంది.

# పొన్నగంటి కూరతో ఆరోగ్య ప్రయోజనాలు

వర్షాకాలంలో వచ్చే అనేక వ్యాధులకు పొన్నగంటి కూరతో చెక్ పెట్టొచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల పొన్నగంటి కూరను తింటే లభించే క్యాలరీలు దాదాపుగా సున్నా అనే చెప్పాలి. కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి. ముఖ్యంగా వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. కంటి రెటీనా సురక్షితంగా ఉంటుంది. కంటి చూపు తక్కువగా ఉన్నవారు ఈ ఆకుకూరను రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది.



# రాత్రి వండిన చికెన్ తెల్లారి వేడి చేసి తింటున్నారా? ఆరోగ్యంపై దుష్ప్రభావం!



చికెన్ కూరను రాత్రి ఎక్కువగా వండి, మిగిలిన భాగాన్ని ఫ్రిజ్‌లో ఉంచి తెల్లారి తిరిగి వేడి చేసి తినడం చాలా మందిలో సాధారణమైన అలవాటు. అయితే ఈ అలవాటు ఆరోగ్యానికి గణనీయమైన ప్రమాదాలు కలిగించవచ్చు. ఫ్రిజ్ చేసిన నాన్-వెజ్ ఫుడ్, ముఖ్యంగా చికెన్, సరైన జాగ్రత్తలు పాటించకపోతే ఫుడ్ పోయిజనింగ్, అజీర్తి, వాంతులు, డయేరియా వంటి సమస్యలకు దారి తీయొచ్చు.ఫ్రిజ్ ఉష్ణోగ్రత 4 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువైతే, కొన్ని ప్రమాదకరమైన బ్యాక్టీరియా (లిస్టీరియా, సాల్మోనెల్లా మొదలైనవి) చనిపోకుండా నెమ్మదిగా పెరుగుతూనే ఉంటాయి. మళ్లీ చికెన్‌ను వేడి చేసినా, కొన్ని టాక్సిన్లు ఎండిపోవు. అవి శరీరానికి హానికరం. ముఖ్యంగా మసాలాలు కలిసిన గ్రేవీ ఫుడ్స్ లో బ్యాక్టీరియా వేగంగా పెరుగుతాయి.చికెన్ వండిన తర్వాత గరిష్టంగా 2 గంటల లోపు ఫ్రిజ్‌లో ఉంచాలి. మరుసటి రోజు వాడాలనుకుంటే, 24 గంటల లోపు పూర్తి వేడి చేసి, పూర్తిగా వేడి అయిన తర్వాతే తినాలి. ఒకసారి వేడి చేసిన వంటకాన్ని మళ్లీ ఫ్రిజ్‌లో పెట్టడం పూర్తిగా నివారించాలి. ఇది బ్యాక్టీరియా పెరుగుదలకు అవకాశాన్ని ఇస్తుంది.తద్వారా, రుచికి కాకుండా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి. చికెన్ వంటకాలను భద్రంగా నిల్వ చేయకపోతే, రోగనిరోధక శక్తి బలహీనమయ్యే అవకాశమూ ఉంటుంది.రాత్రి వండిన చికెన్ కూరను పొద్దున్నా తినడం వలన ఆహారజనిత వ్యాధులు, వాంతులు, బలహీనత వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే ు “వదలలేని రుచి అయినా, పొరపాటు ఆరోగ్యానికి ప్రమాదం కావచ్చు.”

పొలిటికల్ పవర్
గురువారం 24 - జులై - 2025


# ‘భద్రాకలి’ తెలుగురాష్ట్రాల రైట్స్ ని సొంతం చేసుకున్న ప్రముఖ బ్యానర్

విజయ్ ఆంటోనీ తన రివర్టింగ్ మరియు గ్రిప్పింగ్ ఎంటర్టైనర్లకు ప్రసిద్ధి చెందారు. అతను అరుణ్ ప్రభు దర్శకత్వంలో షతి తిరుమగన్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రం విజయ్ ఆంటోనీ యొక్క 25 ఫిల్మ్. ఈ సినిమలో కిట్టు పాత్రలో విజయ్ ఆంటోనీ కనిపించనున్నారు. తాజాగా ఇప్పుడు చిత్ర బృందం ఈ సినిమా యొక్క తెలుగురాష్ట్రాల రైట్స్ ని ఆసియాన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ సొంతం చేసుకున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేసేందుకు ప్రొడక్షన్ హౌస్ సోషల్ మీడియాలో సరికొత్త పోస్టర్ ని విడుదల చేసింది. ఈ సినిమా సెప్టెంబర్ 5న విడుదల కానుంది. ఈ చిత్రంలో వాఘా చంద్రశేఖర్, సునీల్ కృపలాని, సెల్ మురుగన్, ట్రిప్టి రవీంద్ర, మరియు మాస్టర్ కేశవ్ కీలక పాత్రల్లో ఉన్నారు. సినిమాటోగ్రఫీ మరియు బిజిఎంలను వరుసగా షెల్లీ కాలిస్ట్ మరియు విజయ్ ఆంటోనీ నిర్వహిస్తున్నారు.




# థియేటర్స్ లో సందడి చేయనున్న ‘హరి హర వీర మల్లు’

టాలీవుడ్ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పీరియడ్ యాక్షన్ చిత్రం ‘హరి హర వీర మల్లు’ తో ప్రేక్షకులని అలరించటానికి సన్నద్ధమవుతున్నాడు. ఈ పాన్ ఇండియన్ చిత్రం రేపు బహుళ భాషలలో విడుదలకి సిద్ధంగా ఉంది. దర్శకుడు క్రిష్ ఈ ప్రాజెక్ట్ నుండి నిష్క్రమించారు. తరువాత నిర్మాత ఎ.ఎం. రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ మిగిలిన భాగానికి దర్శకత్వం వహించారు. ఎ.ఎం. రత్నం మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఈ సినిమని నిర్మించారు. ఈ చిత్రంలో నిధీ అగర్వాల్ మహిళా ప్రధాన పాత్రలో నటించారు మరియు బాబీ డియోల్, నాజర్, నార్గిస్ ఫఖ్రీ, అనుపమ్ ఖేర్, సుబ్బరాజు, సునీల్, విక్రమ్‌జీత్ విర్క్, నోరా ఫతేహి మరియు ఇతరులు కీలక పాత్రలు పోషిస్తారు. ఈ హై-బడ్జెట్ పీరియడ్ యాక్షన్ డ్రామా 17వ శతాబ్దపు మొఘల్ సామ్రాజ్యం నేపథ్యానికి వ్యతిరేకంగా సెట్ చేయబడింది. సాంకేతిక బృందంలో సినిమాటోగ్రాఫర్ మనోజ్ పరమహంస, ప్రొడక్షన్ డిజైనర్ తోట తరణి ఉన్నారు. ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. ఈ చిత్రానికి %వీవీ% కీరావానీ సంగీత స్వరకర్త. ఎ.ఎం. రత్నం ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు.





# సినీ నటుడు రానాకు ఈడీ మళ్లీ సమన్లు

సినీ నటుడు రానాకు బెట్టింగ్ యాప్ కేసులో విచారణకు హాజరుకావాలని ఈడీ రెండు రోజుల ముందు సమన్లు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల తాను విచారణకు హాజరుకాలేనని రానా తెలిపారు. ఈ క్రమంలో బుధవారంతో గడువు ముగియడంతో మరోసారి ఈడీ రానాకు సమన్లు జారీచేసింది. ఆగస్టు 11న హాజరు కావాలంటూ అందులో పేర్కొంది. ఇక అలాగే విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాశ్ రాజ్‌కు కూడా ఈడీ సమన్లు జారీ చేసిన సంగతి విధితమే.



# వర్కింగ్ అవర్స్‌పై దీపికాకు మద్దతుగా విద్యాబాలన్

వర్కింగ్ అవర్స్‌పై దీపికా పదుకొణె వ్యాఖ్యలకు మద్దతుగా నటి విద్యాబాలన్ స్పందించారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ, తనలాంటి నటులని అయితే 12 గంటలు పనిచేయించుకోవచ్చని, కొత్తగా తల్లి అయిన నటీమణులకు మాత్రం పరిమిత పనిగంటలు ఉండాలని చెప్పారు. తల్లిగా మారిన తర్వాత శారీరకంగా, మానసికంగా మహిళలు ఎదుర్కొనే సవాళ్లను అర్థం చేసుకోవాలని సూచించారు. ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# ఇప్పుడు దర్శకుడే అన్నీ చేస్తున్నాడు

యండమూరి వీరేంద్రనాథ్ .. తెలుగు నవలా సాహిత్యాన్ని కొత్త ఉత్సాహంతో పరుగులు తీయించిన రచయిత. ఆయన పుస్తకాలు ఎంతోమందిని ఆలోచింపజేశాయి. ఆయన రాసిన అనేక నవలలు, ఆ తరువాత కాలంలో సినిమాలుగా వచ్చాయి .. విజయాలను సాధించాయి. అలాంటి యండమూరి, తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో అనేక విషయాలు గురించి ప్రస్తావించారు.” మొదట్లో నేను నాటకాలు రాసేవాడిని. ఆ తరువాత నవలా సాహిత్యం వైపు వచ్చాను. నవలలు ఎక్కువగా చదువుతున్నారని తెలిసి అవే రాయడం మొదలుపెట్టాను. నేను పోటీ అనుకున్నవారు విమర్శలు చేశారు .. అవి నేను పట్టించుకోలేదు. నేను రాసిన నవలలను సినిమాలుగా తీశారు. సినిమాకి కూడా నేనే రాస్తాను అని నేను ఎవరినీ అడగలేదు. నా నవలకు ఇవ్వవలసిన డబ్బులు ఇచ్చేసిన తరువాత మిగతా విషయాలలో నేను జోక్యం చేసుకునేవాడిని కాదు” అని అన్నారు. “ నా నవలలు సినిమాలుగా వచ్చినప్పుడు నేను చూసేవాడిని. ఏ సినిమా విషయంలోనూ అసంతృప్తి అనిపించలేదు. ఎందుకంటే సినిమాను సినిమాగానే తీయాలి. ఆ విషయం కోదండరామిరెడ్డిగారికి .. రాఘవేంద్రరావుగారికి బాగా తెలుసు. అప్పట్లో కథ ఒకరు .. స్క్రీన్ ప్లే ఒకరు .. సంభాషణలు ఒకరు రాసేవారు. అలా ఎవరి పని వాళ్లం చేసేవాళ్లం. ఇప్పటి మాదిరిగా దర్శకుడే అన్నీ చేసేయడం అప్పుడు ఉండేది కాదు” అని చెప్పారు.



# ఫహాద్, నజ్రియా విడాకుల రూమర్స్‌కి బ్రేక్

మలయాళ చిత్ర పరిశ్రమలో బెస్ట్ కపుల్‌గా నిలిచే జంటల్లో ఫహాద్ ఫాజిల నజ్రియా నజీమ్ జంట కూడా ఒకటి. కానీ వీరిద్దరు విడిపోతున్నారంటూ రూమర్స్ వచ్చాయి. దీనికి కారణం ఇటీవల నజ్రియా సోషల్ మీడియాలో కనిపించకపోవడం, డిప్రెషన్ గురించి పోస్ట్ చేయడం. అయితే ఈ విడాకుల గాసిప్స్‌కి తాజాగా నజ్రియా చెక్ పెట్టారు. ఫహాద్, నజ్రియా కలిసి ఉన్న లేటెస్ట్ ఫొటోను ఆమె తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. దీంతో ఫ్యాన్స్ అంతా ఊపిరి పీల్చుకున్నారు

